# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 12

గురువారం, 17 అక్టోబర్, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## హైదరాబాద్‌లో పలుచోట్ల ఐటీ సోదాలు

**హైదరాబాద్:** నగరంలో పలుచోట్ల ఆదాయపన్నుశాఖ అధికారులు సోదాలు చేపట్టారు. అన్విత గ్రూపు కార్యాలయాల్లో తనిఖీలు చేస్తున్నారు. పలు దస్త్రాలను వారు పరిశీలిస్తున్నారు. సంస్థ డైరెక్టర్ల ఇళ్లలోనూ సోదాలు కొనసాగుతున్నాయి. జూబ్లీహిల్స్, రాయదుర్గం, కొల్లూరు, సంగారెడ్డిలో ఆదాయపన్నుశాఖ అధికారులు తనిఖీలు చేస్తున్నారు.

## నేడు, రేపు మోస్తరు వర్షాలు

**శ్రీశైలం ప్రాజెక్టుకు 73 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో**

**సాగర్ నుంచి 76 వేల క్యూసెక్కుల నీరు విడుదల**



దక్షిణ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం బలపడి నైరుతి బంగాళాఖాతంలో - మిగతా 2వ పేజీలో



## బతుకమ్మరోజు ఆడబిడ్డలకు ఒక్కచీరా ఇవ్వలేదు

**కాంగ్రెస్ మార్పు అంటే ఇదేనా?: హరీశ్ రావు**

**హైదరాబాద్, అక్టోబరు 16:** "కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బతుకమ్మరోజు రెండుచీరలు ఇస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి తెలంగాణ ఆడబిడ్డలకు ఒక్క చీరకూడా ఇవ్వలేదు. దసరా పండుగకు రాష్ట్రంలోని అక్కా చెల్లెళ్లను ప్రభుత్వం నిరాశపరిచింది" అని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ తెస్తానన్న మార్పు ఇదేనా? ఉన్న పథకాలు బంద్ పెట్టడమేనా..? అని ప్రశ్నించారు. తాము అధికారంలోకి వస్తే రైతుబంధు - మిగతా 2వ పేజీలో

## వరంగల్ కాంగ్రెస్‌లో పవర్ వార్..



- మంత్రి సురేఖపై మెజారిటీ ఎమ్మెల్యేల తిరుగుబాటు
- పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి, టీపీసీసీ చీఫ్‌లకు ఫిర్యాదు
- తమ నియోజకవర్గాల్లో జోక్యం చేసుకుంటున్నారంటూ నిరసన
- రేవూరి ప్రకాశ్‌రెడ్డితో విభేదాలు ఇప్పటికే బహిర్గతం
- సురేఖ భవితవ్యంపై గాంధీభవన్ వర్గాల్లో విస్తృత చర్చ

**హైదరాబాద్:** కాంగ్రెస్‌లో ముసలం మొదలైంది. అధికారంలోకి వచ్చి ఏడాదైనా గడవకుండానే వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం వేదికగా పార్టీలో అంతర్గత లుకలుకలు ప్రారంభమయ్యాయి. జిల్లా నుంచి కేబినెట్‌లో ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి కొండా సురేఖపై హను మకొండ పార్లమెంటు పరిధిలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బహిరంగంగానే పార్టీకి ఫిర్యాదులు చేయడం గమనార్హం. పరకాల నియోజకవర్గంలో ఇప్పటికే కొండా సురేఖ, ఎమ్మె ల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిల మధ్య విభేదాలు బహిర్గతం కాగా, ఇప్పుడు పార్లమెంటు పరిధిలోని మిగిలిన ఎమ్మెల్యేలు కూడా జత కలిశారు. మంత్రి సురేఖ తమ నియోజ కవర్గ రాజకీయాల్లో జోక్యం చేసుకుంటున్నారని, తమకు నష్టం కలిగే విధంగా వ్యవహరిస్తున్నారంటూ వీరంతా పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్‌కు లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. బుధవారం ఉదయం హైదర్‌గూడ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో రాష్ట్ర అధ్యక్షుడిని కలిసి వినతిపత్రం అందజేశారని, తమ నియోజకవర్గాల్లో కలుగజేసుకోకుండా మంత్రి సురేఖను నియంత్రించాలని కోరారని తెలుస్తోంది. దీనికి ముందు మంగళవారం రాత్రి పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీని కూడా కలిసి ఈ మేరకు ఫిర్యాదు చేయడం గమనార్హం.

**వివాదాస్పదమవుతున్న సురేఖ వ్యవహార శైలి**

రాష్ట్ర మంత్రి కొండా సురేఖ వ్యవహార శైలి ఇటీవలి కాలంలో వివాదాలకు దారితీస్తోంది. సినీ నటుడు నాగార్జున కుటుంబంపై ఆమె చేసిన వ్యాఖ్యలు దుమారం సృష్టించాయి. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డితో వివాదం పార్టీకి తలనొప్పిగా మారింది. వరంగల్ పార్లమెంటు పరిధిలోని ఇతర ఎమ్మెల్యేలతో సైతం సఖ్యత కొరవడటం తాజాగా చర్చనీయాంశమవుతోంది. దీంతో సురేఖ విషయంలో ఎప్పుడు ఏం జరుగుతుందోననే ఆసక్తి కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో నెలకొంది. ఇటీవలి పరిణామాలు ఆమె భవితవ్యంపై ఎలాంటి ప్రభావం చూపుతాయనే చర్చ గాంధీభవన్ వర్గాల్లో జరుగుతోంది.

## రూ.56,440 కోట్లు పాత అప్పులు, వడ్డీలకే కట్టాం

**మేము వచ్చాక చేసిన అప్పులు రూ.49,618 కోట్లు**

**కేటీఆర్‌కు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కౌంటర్**

**వడ్డీలు చెల్లించేందుకే కొత్త అప్పులు**

**ఆర్థిక వ్యవస్థ నడ్డి విరిచిన మిమ్మల్ని దేంతో కొట్టాలి: సీతక్క**



**హైదరాబాద్, అక్టోబరు 16:** గత ప్రభుత్వం చేసిన అప్పులకు సంబంధించి వడ్డీలు/అసలుకే ఇప్పటిదాకా రూ.56,440కోట్లు కట్టామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ రూ.80 వేల కోట్లకు పైగా అప్పులు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం... ఒక్క ప్రాజెక్టు అయినా కట్టిందా...? డబ్బులు ఎవరి జేబుల్లోకి వెళ్లాయి? అని 'ఎక్స్' వేదికగా కేటీఆర్ అడిగిన ప్రశ్నకు భట్టి కౌంటర్ ఇచ్చారు. 2023 డిసెంబరు నుంచి ఈనెల 15వ తేదీ దాకా రూ.49,618 కోట్ల అప్పులు చేశామని, ఇందులో మూలధన వ్యయం కింద రూ.21,881 - మిగతా 2వ పేజీలో



## బకాయిలున్న మిల్లర్లకు ధాన్యం ఇవ్వబోం

**ఉపేక్షించేది లేదు.. కఠిన వైఖరి అవలంబిస్తాం**

**మంత్రివర్గ ఉప సంఘం సమావేశంలో నిర్ణయం**

**నష్ట పరిహారం చెల్లించాలని కోరిన రైస్ మిల్లర్లు**

**హైదరాబాద్, అక్టోబరు 16:** గత కొన్ని సీజన్లుగా బియ్యం బకాయిలున్న రైస్‌మిల్లర్లకు వానాకాలం సీజన్‌లో ధాన్యం ఇవ్వకూడదని ధాన్యం సేకరణ పాలసీ- 2024పై నియమించిన మంత్రి వర్గ - మిగతా 2వ పేజీలో



## తెలంగాణ / ఆంధ్రప్రదేశ్ అయితే ఏంటి?

- ఎక్కడి వారు అక్కడికి వెళ్లాల్సిందే!
- ముందు రిపోర్ట్ చేయండి.. తర్వాత విచారిస్తాం
- ఐఏఎస్ అధికారులు అయితే.. స్టే ఇవ్వాలా?
- ప్రతిసారీ జోక్యం చేసుకుంటే పాలనకు ఇబ్బంది
- మీరు ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలి
- ఏడుగురు ఐఏఎస్‌లకు స్పష్టం చేసిన హైకోర్టు
- డీవోపీటీ ఉత్తర్వులపై స్టే ఇచ్చేందుకు నిరాకరణ
- స్టే కోసం ఐఏఎస్ అధికారుల పట్టు
- పిటిషన్లను కొట్టివేసిన న్యాయస్థానం
- ఆంధ్రప్రదేశ్‌కు వాకాటి కరుణ,
- ఆమ్రపాలి, వాణీప్రసాద్, రొనాల్డ్ రోస్
- తెలంగాణకు సృజన, శివశంకర్, హరికిరణ్

**హైదరాబాద్, అక్టోబరు 16:** క్యాడర్ వివాదంలో ఉన్న ఐఏఎస్ అధికారులకు హైకోర్టులోనూ ఎదురుదెబ్బ తగిలింది. ఈ నెల 16న ఎవరికి కేటాయించిన రాష్ట్రాల్లో వారు రిపోర్ట్ చేయాలంటూ కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్ (క్యాట్) ఇచ్చిన ఆదేశాలపై స్టే ఇవ్వాలని కోరుతూ ఏడుగురు ఐఏఎస్ అధికారులు హైకోర్టులో బుధవారం లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్లను అత్యవసరంగా విచారించేందుకు జస్టిస్ అభినందన్‌కుమార్ షావిలి, జస్టిస్ అలిశెట్టి లక్ష్మీనారాయణ ధర్మాసనం అంగీకరించింది. మధ్యాహ్నం 2.30 గంటల తర్వాత పిటిషన్లను విచారణకు స్వీకరించింది. విచారణ సందర్భంగా ధర్మాసనం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. ఐఏఎస్‌లు అయినంత మాత్రాన స్టే ఇవ్వాలా? అని ప్రశ్నించింది. వాణీప్రసాద్, వాకాటి కరుణ, ఆమ్రపాలి కాట, రొనాల్డ్ రోస్ (తెలంగాణ), జి.సృజన, లోతేటి శివశంకర్, సి.హరికిరణ్ (ఏపీ) ఎవరి రాష్ట్రాల్లో వారు రిపోర్ట్ చేయాల్సిందేనని స్పష్టం చేసింది. కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ (డీవోపీటీ) ఇచ్చిన ఉత్తర్వులపై స్టే - మిగతా 2వ పేజీలో

## డబ్బు వసూళ్ల కోసమే హైడ్రా..

**ఇళ్లు కూల్చి.. బిల్డర్లను భయపెడుతున్నారు..**

**రేవంత్‌రెడ్డిది అసమర్థ పాలన**

**మూసీ సుందరీకరణ వెనుక భారీ స్కాం**

**పేదలకు మద్దతుగా బీఆర్ఎస్ పర్యటనలు**

**80 వేల కోట్లు ఏమయ్యాయ్?: కేటీఆర్**



**హైదరాబాద్, అక్టోబరు 16:** పేదల ఇళ్లుకూల్చి.. బిల్డర్లు, వ్యాపారవేత్తలను భయపెట్టి డబ్బు వసూళ్ల కోసమే రేవంత్ సర్కార్ హైడ్రా తెచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. పేదలకు తాము అండగా ఉంటామని, క్షేత్రస్థాయిలో పర్యటించి.. బస్తీలు, కాలనీల్లోని వారి భరోసా కల్పిస్తామన్నారు. బుధవారం తెలంగాణ భవన్‌లో హైదరాబాద్ కు చెందిన పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లతో ఆయ న సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. 'అక్రమ నిర్మాణమైతే.. నా ఫాంహౌసను కూల్చేయండి.. ఉన్నవాళ్ల ఇళ్లను కూల్చండి.. తప్పు.. హైడ్రా పేరుతో పేదల ఇళ్లుకూల్చి వారిని రోడ్డుపాలు చేయొద్దు' అని అన్నారు. రాష్ట్రం దివాలా తీసిందని ప్రచారం చేస్తూ.. - మిగతా 2వ పేజీలో



## 4 లక్షల మందికి దీపావళిలోపు రుణమాఫీ

**సీజన్‌కు రూ.7,500 'రైతు భరోసా'**

**ఈ ఏడాది నుంచే రైతు పంటల బీమా**

**ఏ పంటకైనా ప్రభుత్వమే ప్రీమియం చెల్లిస్తుంది**

**రూ.2లక్షల రుణాలున్న రైతులకూ లబ్ధి**

**పంట కాలానికి 7,500 'రైతు భరోసా'**

**ఈ ఏడాది నుంచే పంట బీమా: తుమ్మల**

**నల్లగొండ, అక్టోబరు 16:** రూ. 2 లక్షల రుణాలున్న నాలుగు లక్షల మంది రైతులకు దీపావళి లోపు రుణమాఫీ చేస్తామని రాష్ట్ర వ్యవసాయ మంత్రి - మిగతా 2వ పేజీలో



## నెలాఖరు నాటికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు: పొంగులేటి

**కూసుమంచి:** రాష్ట్రంలో ప్రతి శాసనసభ నియోజకవర్గానికి 4వేల చొప్పున ఇందిరమ్మ ఇళ్లను ఈ నెలాఖరు నాటికి మంజూరు చేస్తామని రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఈ ఒక్క హామీని ఇప్పటివరకు నెరవేర్చలేదని, త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ల పథకం పట్టాలెక్కుతుందని స్పష్టం చేశారు. బుధవారం ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు, కాటమయ్య కిట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో రూ.18వేల కోట్ల రుణాలు రైతులకు మాఫీ అయ్యాయని, మరో రూ.13వేల కోట్లు విడుదల చేసి అన్నదాతలను రుణ విముక్తులను చేస్తామని తెలిపారు.

## ఉన్నత విద్యామండలి చైర్మన్‌గా ప్రొ. బాలకిష్టారెడ్డి

- వైస్ చైర్మన్‌గా ప్రొఫెసర్ పురుషోత్తం
- మహిళా వర్సిటీ ఇన్‌చార్జి వీసీగా దనావత్ సూర్య
- బాసర ట్రిపుల్ ఐటీ ఇన్‌చార్జి వీసీగా గోవర్ధన్
- నియమిస్తూ ప్రభుత్వ ఉత్తర్వుల జారీ
- ప్రపంచంతో పోటీ పడేలా ఉన్నత విద్యలో సంస్కరణలు, సిలబస్‌లో మార్పులు: బాలకిష్టారెడ్డి

**హైదరాబాద్/తాడూరు, అక్టోబరు 16:** రాష్ట్ర ఉన్నత విద్యామం డలి చైర్మన్‌గా ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి, వైస్ చైర్మన్‌గా ప్రొఫెసర్ పురుషోత్తంలను ప్రభుత్వం నియమించింది. వీరితో పాటు మహిళా యూనివర్సిటీ ఇన్‌చార్జి వీసీగా దనావత్ సూర్య, బాసర ట్రిపుల్ ఐటీ ఇన్‌చార్జి వీసీగా ప్రొఫెసర్ గోవర్ధన్‌లను నియమిస్తూ బుధవారం ఉత్తర్వులను జారీ చేసింది. ఇప్పటివరకు ఉన్నత విద్యామండలి చైర్మన్‌గా ప్రొఫెసర్ లింబాద్రి వ్యవహరించారు. బాలకిష్టారెడ్డి నియామకంతో బుధవారం సాయం త్రం ఆ బాధ్యతల నుంచి రిలీవ్ అయ్యారు. గురువారం మధ్యాహ్నం బాలకిష్టారెడ్డి బాధ్యతలను స్వీకరించనున్నారు. మూడేళ్ల పాటు ఆయన ఈ పదవిలో



ఉంటారు. బాలకిష్టారెడ్డి స్వస్థలం నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరు మండలం పర్వతాయిపల్లి. గ్రామానికి చెందిన - 2వ పేజీలో

## బీఆర్ఎస్ నేతల కబ్జాలను బయటపెడతాం

**మూసీ మధ్యలో ఉన్న కట్టడాలే తొలగిస్తున్నాం**

**బీజేపీ, బీఆర్ఎస్ నాటకాలను ప్రజలు నమ్మరు**

**టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్**

**హైదరాబాద్, అక్టోబరు 16:** అధికారంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ నేతలు ఎక్కడెక్కడ కబ్జాలు చేశారో బయటకు తీస్తున్నామని, ఆ వివరాలన్నీ త్వరలోనే బయట పెడతామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ విషయంలో ఎవరినీ విడిచిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. మూసీతోపాటు చెరువులను పునరుద్ధరించి హైదరాబాద్‌కు పూర్వవైభవం తీసుకువస్తామని స్పష్టం చేశారు. మూసీ ప్రక్షాళన, హైడ్రాపై బీజేపీ, బీఆర్ఎస్ నేతలు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వారు ఎన్ని నాటకాలు ఆడినా ప్రజలు నమ్మడం లేదని పేర్కొన్నారు. అబద్ధపు ప్రచారంతో బీఆర్ఎస్ తృప్తి చెందుతుండవచ్చని, కానీ దీర్ఘ కాలంలో ఆ పార్టీ నష్టపోతుందన్నారు. గాంధీభవన్‌లో బుధవారం - మిగతా 2వ పేజీలో

# రూ.56,440 కోట్లు పాత అప్పులు, వడ్డీలకే కట్టాం

(మొదటి పేజీ తరువాయి)

కోట్లు వెచ్చించామని గుర్తు చేశారు. తాము అధికారంలోకి వచ్చాక అమలు చేసిన రైతు రుణమాఫీ, రైతు భరోసా, చేయూత, ఎల్పీజీ సబ్సిడీ, మహాలక్ష్మి, గృహజ్యోతి(200 యూనిట్ల దాకా ఉచిత కరెంట్), విద్యుత్ సబ్సిడీ, రైస్ సబ్సిడీ, ఉపకార వేతనాలు, ఆర్టీసీతో పాటు కల్యాణలక్ష్మి/షాదీ ముబారక్ వంటి పథకాలకు రూ.54,346 కోట్లు వెచ్చించామని వెల్లడించారు. ప్రతి నెలా ఒకటో తేదీనే ఉద్యోగులకు వేతనాలు చెల్లిస్తున్నామని కౌంటర్ ఇచ్చారు. తొమ్మిదన్నరేళ్లలో బీఆర్ఎస్ చేసిన అప్పులకు.. వడ్డీలు కట్టడం కోసమే కొత్త అప్పులు చేయాల్సిన దుస్థితి నెలకొందని మంత్రి సీతక్క తెలిపారు. కేటీఆర్ పోస్టుపై 'ఎక్స్' వేదికగానే ఆమె ఘాటుగా స్పందించారు. "అప్పుల వారసత్వానికి ఆద్యులు మీరే. ప్రతినెలా సగటున రూ.6వేలకోట్ల ప్రజాధనాన్ని మీ అప్పుల కుప్పను కడిగేందుకే సరిపోతోంది. అప్పుల అప్పారావులా అందిన కాడల్లా అప్పు చేసి.. రాష్ట్రాన్ని తిప్పలు పెట్టి, వడ్డీలతో ఆర్థిక వ్యవస్థ నడ్డి విరిచిన మిమ్మల్ని దేంతో కొట్టాలి" అని ప్రశ్నించారు. అది చాలదన్నట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్య శ్రీ బకాయిలు మోపారని, చేసిన పనులకు బిల్లులూ చెల్లించలేదని మండిపడ్డారు. ప్రతి శాఖలో వందల కోట్లు బకాయిలు పెట్టి... ఇప్పుడు బుకాయిస్తే ఎలా? అని నిలదీశారు. అప్పులు, బకాయిలు, హామీల విషయమై కేటీఆర్ నీతులు చెప్పడం.. దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని విమర్శించారు.

# ఉన్నత విద్యామండలి చైర్మన్‌గా ప్రొ. బాలకిష్టారెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

రాంరెడ్డి, ముత్యా లమ్మ దంపతులకు నలుగురు కుమారులు, ఐదు మంది కూతుళ్లు కాగా.. వారిలో బాల కిష్టారెడ్డి చివరి సంతానం. ఆయన పాఠశాల విద్య పూర్తిగా కుమ్మెర గ్రామంలోనే సాగింది. ఉన్నత విద్యను హైదరాబాద్‌లో పూర్తి చేశారు. ప్రస్తుతం మహీంద్ర వర్సిటీలో లా స్కూల్ డీన్‌గా వ్యవహరిస్తున్నారు. గతంలో నల్సార్ లా యూనివర్సిటీలో వీసీగా, రిజిస్ట్రార్‌గా పనిచేశారు. ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం ఇంటర్నేషనల్ ఎయిర్ అండ్ స్పేస్‌లాలో బాలకిష్టారెడ్డికి మూడు దశాబ్దాల కు పైగా బోధన, పరిశోధన, పరిపాలన అనుభవం ఉంది. మండలి వైస్ చైర్మన్‌గా నియమితులైన పురుషోత్తం ఎకనామిక్స్ ప్రొఫెసర్‌గా పనిచేసి రిటైర్ అయ్యారు. బాసర ట్రిపుల్ ఐటీ వీసీగా నియమితులైన గోవర్ధన్ ప్రస్తు తం జేఎన్‌టీయూలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. మహిళా వర్సిటీ వీసీగా నియమితులైన దనావత్ సూర్య ఓయూలో తెలుగు విభాగంలో ప్రొఫెసర్‌గా ఉన్నారు. రాష్ట్రంలోని మిగిలిన యూనివర్సిటీలకు వీసీల ఎంపికపై కూడా ప్రభుత్వం కసరత్తు చేస్తున్నది. కాగా, మహి ళా వర్సిటీ, బాసర ట్రిపుల్ ఐటీల వీసీల నియామకానికి గవర్నర్ ఆమోదం అవసరం లేకపోవడంతో తాజా నియామకాలు జరిగాయి. వీసీలకు సంబంధించిన కోర్టు కేసు నేపథ్యంలో వీరిని ఇన్‌చార్జ్ వీసీలుగా వ్యవహరిస్తున్నారని, కానీ వీరే నిర్ణీత పదవీకా లం వరకు వీసీలుగా కొనసాగుతారని తెలుస్తోంది. మిగతా పది వర్సిటీలకు మాత్రం సెర్చ్ కమిటీల ఆధారంగానే వీసీలను నియమిస్తారు.

### సిలబస్‌లో మార్పులు: బాలకిష్టారెడ్డి

విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడేలా ఉన్నత విద్యలో మార్పులు తీసుకురానున్నట్టు మండలి కొత్త చైర్మన్ బాలకిష్టారెడ్డి చెప్పారు. ఆయన బుధవారం 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ.. ప్రపంచంలో వస్తు న్న మార్పులకు అనుగుణంగా ఇక్కడి విద్యా వ్యవస్థను తీర్చిదిద్దాల్సి ఉందన్నారు. ఈ మేరకు సిలబస లో మార్పులు చేస్తామని తెలిపారు. ఉన్నత విద్యావ్యవస్థలో సంస్కరణలను తీసుకువస్తామన్నారు.

# బకాయిలున్న మిల్లర్లకు ధాన్యం ఇవ్వబోం

(మొదటి పేజీ తరువాయి)

ఉపసంఘం నిర్ణయించింది. బియ్యం బకాయిదారుల విషయంలో కఠిన వైఖరి అవలంబించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేదిలేదని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు. సచివాలయంలో బుధవారం మంత్రివర్గ ఉపసంఘం రెండోసారి సమావేశమైంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బియ్యం బకాయిలున్న రైస్‌మిల్లర్లు... వెంటనే ప్రభుత్వానికి బియ్యం అప్పగించాలని సూచించారు. ధాన్యం కేటాయించే సమయంలో రైస్‌మిల్లర్ల గత చరిత్ర, రికార్డులను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రైస్‌మిల్లర్ల అభిప్రాయాలను కూడా తీసుకున్నారు. దొడ్డు ధాన్యం 100 కిలోలు మిల్లింగ్ చేస్తే... 67 కిలోల బియ్యం వస్తాయని, కానీ సన్న ధాన్యం 100 కిలోలు ఉడిస్తే... 58 కిలోల సన్నబియ్యం మాత్రమే వస్తాయని రైస్‌మిల్లర్లు వివరించారు. 9 కిలోల మేర తమకు నష్టం వాటిల్లుతున్నందున క్వింటాల్‌కు రూ.300 నష్ట పరిహారం ఇవ్వాలని రైస్‌మిల్లర్లు కోరారు. గత ప్రభుత్వ హయాం నాటి రవాణా, కస్టోడియన్, మిల్లింగ్ చార్జీల బకాయిలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయని, వాటిని తక్షణమే మంజూరు చేయాలని విజ్ఞప్తిచేశారు. ఈ అంశంపై ప్రభుత్వం ఆలోచన చేస్తుందని, త్వరలో నిర్ణయం తీసుకుంటామని మంత్రులు హామీ ఇచ్చారు. సన్న ధాన్యం మిల్లింగ్‌కు సంబంధించి మిల్లర్లు లేవనెత్తిన అంశంపై చర్చించి, నిర్ణయం తీసుకుంటామని ఉత్తమ్ ప్రకటించారు. గత ప్రభుత్వ హయాంలో రైస్‌మిల్లర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరించారని, ధాన్యాన్ని ఎక్కడికక్కడ అమ్ముకున్నారని ఆరోపించారు. ఈ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు తాము ప్రయత్నిస్తున్నామని, ఇకపై అలాంటి చర్యలను ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. బకాయిలు లేని మిల్లర్లకు ధాన్యం ఇచ్చే క్రమంలో ఎలాంటి గ్యారెంటీ తీసుకోవాలనే అంశంపైనా చర్చలు జరుగుతున్నాయని మంత్రి ఉత్తమ్ తెలిపారు.

# బతుకమ్మరోజు ఆడబిడ్డలకు ఒక్కచీరా ఇవ్వలేదు

(మొదటి పేజీ తరువాయి)

రూ.15వేలిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కానీ వానాకాలం పంటకు ఒక్కరూపాయి కూడా ఇవ్వలేదని విమర్శించారు. ముదిరాజ్‌లు, గంగపుత్రుల ఉపాధి దెబ్బతీసే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. రీజినల్ రింగ్ రోడ్(ఆర్ఆర్ఆర్) అలైన్‌మెంట్ మార్చడంతో ప్రజలపై రూ.20వేల కోట్ల భారం పడనుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, ఆయన అనుచరులు, ముఖ్యుల స్వార్థ ప్రయోజనాల కోసమే ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్ మార్చారని ఆరోపించారు.

# తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ అయితే ఏంటి?

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించింది. క్యాట్‌లో నవంబరు 4న విచారణ ఉన్న నేపథ్యంలో అప్పటివరకైనా రిలీవ్ చేయకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలన్న విజ్ఞప్తిని సైతం ధర్మాసనం తోసిపుచ్చింది. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాదులు విద్యాసాగర్, వి.మల్లిక్, కేఆర్‌కేవీ ప్రసాద్, లక్ష్మీనర్సింహ తదితరులు వాదనలు వినిపించారు. పిటిషనర్ల వాదనలను వ్యక్తిగతంగా విని స్పీకింగ్ ఆర్డర్ ఇవ్వాలని ఇదే ధర్మాసనం డీవోపీటీకి ఆదేశాలు ఇచ్చిందని గుర్తుచేశారు. పిటిషనర్లకు ఆ అవకాశం ఇవ్వకుండా, ఏకసభ్య కమిటీ రిపోర్ట్ అందజేయకుండా, ఏకపక్షంగా డీవోపీటీ ఈ నెల 16న వారివారి రాష్ట్రాల్లో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు ఇవ్వడం చెల్లదని పేర్కొన్నారు. 'సోమేశ్‌కుమార్' తీర్పునకు పిటిషనర్ల కేసులకు సంబంధం లేదన్నారు. ఆయా అధికారుల సేవలు తామే వినియోగించుకుంటామని.. వారిని రిలీవ్ చేయడానికి 15 రోజుల సమయం కావాలని తెలంగాణ, ఏపీ ప్రభుత్వాలు ఇచ్చిన లేఖలను ధర్మాసనానికి సమర్పించారు. డీవోపీటీ ఉత్తర్వులపై క్యాట్ స్టే ఇవ్వకుండా నవంబరు 4కు వాయిదా వేసిందని..అప్పటివరకైనా రిలీవ్ చేయకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. లేనిపక్షంలో క్యాట్ ఉత్తర్వులపై స్టే ఇచ్చి హైకోర్టే పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని కోరారు. ఏకసభ్య కమిటీ ఇచ్చిన రిపోర్ట్‌ను మూడు నెలలపాటు పెండింగ్‌లో ఉంచి ప్రస్తుతం ఆకస్మికంగా డీవోపీటీ నిర్ణయం తీసుకోవడంలో అర్థం లేదని తెలిపారు. డీవోపీటీ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ నర్సింహాశర్మ వాదనలు వినిపిస్తూ.. ఉద్యోగులను కేటాయించే పని కోర్టుది కాదని, కేంద్రం నిర్ణయమే అంతిమమని పేర్కొంటున్న 'సోమేశ్‌కుమార్' తీర్పు దీనికి ఆధారంగా ఉందని గుర్తుచేశారు. ముందు పిటిషనర్లు ఎక్కడివారు అక్కడ రిపోర్ట్ చేయాలని తెలిపారు. ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన లేఖలపై కేంద్రం నిర్ణయం తీసుకుంటుందన్నారు. వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం.. "ముందు ఎక్కడివారు అక్కడికి వెళ్లి రిపోర్ట్ చేయండి. ఆ తర్వాత పూర్తిస్థాయిలో విచారణ చేపడతాం. ఇప్పుడు పనిచేస్తున్న రాష్ట్రాల్లోనే అధికారులను ఉంచాలని.. రిలీవింగ్‌కు కొంత సమయం ఇవ్వాలని తెలంగాణ, ఏపీ ప్రభుత్వాలు కేంద్రానికి లేఖలు ఇచ్చాయి. వాటిని పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని ఆదేశాలు ఇస్తాం. ఆ తర్వాతైనా పరస్పర డిప్యుటేషన్ కోరుకోవచ్చు. స్టే ఇచ్చుకుంటూ పోతే ఈ వివాదనికి అంతు ఉండదు. ఇప్పుడు క్యాట్ స్టే ఇవ్వలేదని హైకోర్టుకు వచ్చారు. ఆ తర్వాత క్యాట్ ఇచ్చే తుది తీర్పుపై మళ్లీ వస్తారు. ఇలా పొడిగించుకుంటూ పోతే ఎలా? సమాఖ్య వ్యవస్థలో రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయాలకు సైతం విలువ ఉండాలి. వాటిని పరిగణనలోకి తీసుకోవాలని కేంద్రాన్ని ఆదేశిస్తాం. ఐఏఎస‌లు అయినంత మాత్రాన.. అడిగిన వెంటనే స్టే ఇవ్వాలా? ఐఏఎసలైనా, ప్రభుత్వ ఉద్యోగులనైనా కోర్టులు కేటాయించలేవు. అక్రమంగా, అన్యాయంగా కేటాయింపులు చేసినప్పుడు మాత్రమే జోక్యం చేసుకోగలం. ఐఏఎస్ పోస్టులు కేంద్రం పరిధిలో ఉంటాయి. చట్టప్రకారం కేంద్రమే కేటాయింపులు చేపడుతుంది. ప్రతిసారి జోక్యం చేసుకుంటే పరిపాలనకు ఇబ్బందులు కలుగుతాయి. మీరున్నది ప్రజల కోసం. వారికి అసౌకర్యం కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మీపై ఉంది. మీరు పెద్ద అధికారులని అడిగినప్పుడల్లా స్టే ఇవ్వలేం. ఏపీ అయితే ఏంటి? తెలంగాణ అయితే ఏంటి? ఎక్కడైనా పని చేయవచ్చు" అని వ్యాఖ్యానించింది. అధికారులు ఎక్కడివారు అక్కడ రిపోర్ట్ చేస్తే పిటిషన్లు పెండింగ్‌లో ఉంచడానికి ధర్మాసనం మొగ్గుచూపింది. పిటిషనర్లు మధ్యంతర ఉత్తర్వుల కోసం పట్టుబట్టడంతో వాదనలను రికార్డు చేసిన ధర్మాసనం.. పిటిషన్లను కొట్టివేస్తున్నట్లు ప్రకటించింది. కేంద్రం చేసిన కేటాయింపుల్లో జోక్యం చేసుకోలేమని, అనవసర జోక్యం వల్ల పరిపాలనకు ఇబ్బందులు వస్తాయని తీర్పులో స్పష్టంచేసింది.

# 4 లక్షల మందికి దీపావళిలోపు రుణమాఫీ

(మొదటి పేజీ తరువాయి)

తుమ్మల నాగేశ్వర్‌రావు ప్రకటించారు. బుధవారం నల్లగొండ జిల్లాలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీ కుందూరు రఘువీర్‌తో కలిసి తుమ్మల పర్యటించారు. నల్లగొండలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో రూ. 36 కోట్లతో చేపట్టిన రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం నిడమనూరు, హాలియా మార్కెట్ కమిటీ పాలకవర్గాల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఆర్థికంగా ఇబ్బందులు ఎదురైనా రుణమాఫీ పథకాన్ని అమలు చేస్తున్నామని తుమ్మల చెప్పారు. 22 లక్షల రేషన్ కార్డులున్న రైతులకు ఇది వరకే రూ.18వేల కోట్ల రుణమాఫీ చేశామని, కార్డులు లేని 4 లక్షల మంది రైతులకు ఈ నెలాఖరుకు వారి ఖాతాల్లో రుణమాఫీ డబ్బులు జమ చేస్తామని తెలిపారు. రూ.2లక్షల పైన రుణాలున్న రైతులకు కూడా రుణాలు మాఫీ చేసేందుకు షెడ్యూల్ ప్రకటిస్తామని చెప్పారు. ఈ పంట కాలంలోనే రూ.31వేల కోట్ల రుణమాఫీని చేసి తీరుతామని మంత్రి స్పష్టం చేశారు. దీంతోపాటు పంట కాలానికి రూ.7,500 'రైతు భరోసా' ఇచ్చేందుకు నిర్ణయించామని, ఎన్ని ఇబ్బందులు వచ్చినా రైతు భరోసా ఇస్తామని వెల్లడించారు. పంటలబీమా పథకాన్ని కొనసాగిస్తామని, ప్రభుత్వమే ప్రీమియం చెల్లించి బీమా ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తుమ్మల ప్రకటించారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ, ప్రతిపక్ష నాయకుడిగా అసెంబ్లీకి వచ్చి ప్రజాసమస్యలపై చర్చించాల్సిన అవసరం కేసీఆర్‌కు లేదా..? అని నిలదీశారు. కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు రావడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# డబ్బు వసూళ్ల కోసమే హైడ్రా..

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ పట్ల అందరూ నమ్మకం కోల్పోయేలా.. రేవంత్‌రెడ్డి అసమర్థ పాలన సాగిస్తున్నారని విమర్శించారు. దిక్కుమాలిన పాలనవల్ల హైదరాబాద్ రియల్ ఎస్టేట్ పడిపోయిందన్నారు. లక్షన్నర కోట్లతో చేపడుతున్న మూసీ సుందరీకరణ వెనుక భారీ కుంభకోణం ఉందని, దానికోసం నిధులు ఎక్కడి నుంచి తెస్తారని ప్రశ్నించారు. నగరంలో చాలాచోట్ల కాంగ్రెస్ హయాంలో అనుమతులిచ్చి.. ఇప్పుడు కూల్చుతున్నారని డిప్యూటీ సీఎం భట్టికి తెలియదా? అని ప్రశ్నించారు.

### ఉన్నట్టుండి రేవంత్‌కు దేశరక్షణ గుర్తొచ్చింది

వికారాబాద్ జిల్లాలో రేడార్ స్టేషన్ పనులకు శంకుస్థాపన సందర్భంగా జరిగిన సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డిచేసిన ప్రసంగం ఆశ్చర్యం కలిగించిందని కేటీఆర్ అన్నారు. ఆయన కాంగ్రెస్ ముఖ్యమంత్రేనా? లేక బీజేపీలో ఉన్నారా? అర్థం కావ డంలేదన్నారు. ఉన్నట్టుండి ఆయనకు దేశరక్షణ గుర్తొచ్చిందని, గతంలో ఆయన ఆర్మీలో ఏమైనా పనిచేశారా? అంటూ ఎద్దేవా చేశారు. రేడార్ స్టేషన్‌తో స్థానికులకు ఒక్క ఉద్యోగం కూడా రాదని.. పర్యావరణానికి నష్టం కలిగించే ఆ ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వడం తగదన్నారు. పర్యావరణ హితం కోసమే.. నేవీ రేడార్ స్టేషన్ ఏర్పాటుకు కేంద్రం ఎంత ఒత్తిడి తెచ్చినా.. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం స్థలం కేటాయించలేదన్నారు. ఇదిలా ఉండగా.. కేటీఆర్ నిర్వహించిన సమావేశానికి ఇద్దరు ఎమ్మెల్యేలు పద్మారావుగౌడ్ మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి హాజరు కాలేదు. మరోవైపు.. అధికారం చేపట్టిన పది నెలల్లోనే రేవం త్‌రెడ్డి.. రికార్డు స్థాయిలో రూ.80,500 కోట్ల అప్పులు చేశా రని, ఆ డబ్బులను ఏంచేశారని నిలదీశారు. కొత్తగా సాగునీటి ప్రాజెక్టు కట్టలేదు.. ఎన్నికల హామీలు తీర్చలేదు. తెచ్చిన అప్పు ఎవరి జేబుల్లోకి వెళ్లాయి.. అంటూ కేటీఆర్ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు.

# బీఆర్ఎస్ నేతల కబ్జాలను బయటపెడతాం




(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్ జిల్లాలో పార్టీ బలోపేతం, జీహెచ్ఎంసీ ఎన్నికల సన్నద్ధతపైన నేతలు, జీహెచ్ఎంసీ కార్పొరేటర్లతో ఆయన సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ జీహెచ్ఎంసీ ఎన్నికల్లో వంద శాతం సీట్లను గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. మూసీ ప్రక్షాళన పేరుతో మేము పేదల ఇళ్లు కూల్చడం లేదని, నదీ గర్భంలో ఉన్న కట్టడాలను మాత్రమే తొలగిస్తున్నామని చెప్పారు. మూసీ నది ప్రక్షాళనపై ప్రతిపక్షాల విధానమేంటో చెప్పాలని డిమాండ్ చేశారు. హైడ్రా అంశంపైనా తాజా సమీక్షలో చర్చించినట్లు తెలిపారు. కాగా, సమీక్ష సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో కష్టపడ్డ నేతలకు పదవులు ఇస్తున్నామని, రానున్న రోజుల్లో అందరికీ సముచిత స్థానం దొరుకుతుందన్నారు. క్రమశిక్షణ ఉల్లంఘిస్తే ఎంత పెద్దవారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అందరూ పార్టీ లైన్‌లోనే పని చేయాల్సిందేనని స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి కాంగ్రెసను దెబ్బతీయాలని చూస్తున్నాయని, ఆ పార్టీల కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి దీపాదాస్ మున్షీ మాట్లాడుతూ పార్టీ నేతలు విభేదాలు పక్కనబెట్టి.. కలిసి పనిచేయాలని సూచించారు.

# ఐదేళ్లలో 20 వేల మెగావాట్ల హరిత ఇంధన ఉత్పత్తి లక్ష్యం: భట్టి



**హైదరాబాద్:** వచ్చే ఐదేళ్లలో తెలంగాణలో అదనంగా 20 వేల మెగావాట్ల హరిత ఇంధన (గ్రీన్ ఎనర్జీ) ఉత్పత్తిని సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు కేంద్రానికి తెలిపామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. హైదరాబాద్ కల్యాణ్‌నగర్‌లో నిర్మించిన తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్‌సీ) కార్యాలయ నూతన భవనాన్ని ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మాట్లాడుతూ.. "విద్యుత్ నియంత్రణ్ భవన్ పేరుతో నెట్ జీరో ఎనర్జీ విధానంలో నిర్మించిన ఈ భవనం ఆదర్శం. ఇకపై ప్రభుత్వ శాఖలు నిర్మించే కొత్త భవనాల కోసం దీనిని పరిశీలించాలి. ప్రజలపై ఆర్థికభారం పడకుండా విద్యుత్ నియంత్రణ మండలి పనిచేస్తోంది. వచ్చే పదేళ్లలో రాష్ట్రంలో ఏర్పడే గరిష్ఠ విద్యుత్ డిమాండ్‌ను అందుకునేలా విద్యుదుత్పత్తి ప్రణాళికలు రూపొందిస్తున్నాం. వ్యవసాయ బోర్లకు సౌరవిద్యుత్ ఏర్పాటు ద్వారా రైతులకు పంటతోపాటు అదనపు ఆదాయం వచ్చేలా చూస్తాం. ప్రజల డబ్బును బాధ్యతగా ఆలోచించి ఖర్చుపెడితే సమాజానికి మంచిది. ప్రపంచవ్యాప్తంగా ప్రైవేటీకరణ పెరుగుతోంది.. అవగాహన లేకుండా ప్రాజెక్టులు నిర్మించి, ఉత్పత్తి వ్యయం పెంచి ప్రజలపై భారం మోపుతున్న తరుణంలో.. పెట్టుబడిని లెక్కించి భారం పడకుండా ఈఆర్‌సీ నియంత్రిస్తోంది. ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచితంగా విద్యుత్ సరఫరాను భవిష్యత్తు తరాల కోసం పెడుతున్న పెట్టుబడిగా రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది" అని భట్టి పేర్కొన్నారు. ఈఆర్‌సీ ఛైర్మన్ శ్రీరంగారావు మాట్లాడుతూ హరిత ఇంధన ఉత్పత్తి పెంపునకు మండలి చర్యలు తీసుకుందన్నారు. అతి తక్కువ వ్యవధిలో ఎన్నో అవరోధాలను అధిగమించి ఈఆర్‌సీకి నూతన భవనాన్ని పూర్తిగా సౌరవిద్యుత్‌తో నడిచేలా నిర్మించినట్లు వివరించారు. ఈఆర్‌సీ సభ్యులు కృష్ణయ్య పాల్గొన్నారు.

# నేడు, రేపు మోస్తరు వర్షాలు



(మొదటి పేజీ తరువాయి)

వాయుగుండం ఏర్పడిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రకటించింది. పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30-40 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే వీలుందని వెల్లడించింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, వనపర్తి, జో గులాంబ గద్వాల జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో గురువారం మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆ జిల్లాలకు యెల్లో అలెర్ట్ జారీ చేసింది. కాగా, కృష్ణా బేసిన్‌లో కురుస్తున్న వర్షాలతో తుంగభద్ర, కృష్ణా నదులకు స్వల్పంగా వరద కొనసాగుతోంది. కర్ణాటకలోని నారాయణపూర్ ప్రాజెక్టుకు బుధవారం 55వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా 50వేల క్యూసెక్కులను వదులుతున్నారు. గద్వాల జిల్లాలోని జూరాల ప్రాజెక్టుకు 40వేల క్యూసెక్కుల వరద వస్తోంది. శ్రీశైలం ప్రాజెక్టుకు 73,573 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం 884.1 అడుగులకు చేరుకుంది. నాగార్జునసాగర్‌కు 67,676 క్యూసెక్కుల వరద వస్తోంది. ప్రాజెక్టు పూర్తిగా(312 టీఎంసీలు) నిండటంతో 4 గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 32,400 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు.

# 'గ్రూప్-1 మెయిన్స్' వాయిదా వేయాలని ఆందోళన

**గాంధీనగర్:** గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను వాయిదా వేయాలని కోరుతూ అభ్యర్థులు బుధవారం రాత్రి హైదరాబాద్‌లోని అశోక్‌నగర్‌లో ఆందోళన చేపట్టారు. ఈ నెల 21 నుంచి ప్రారంభం కానున్న పరీక్షలను వాయిదా వేయడంతోపాటు గతంలో జరిగిన ప్రిలిమ్స్‌లో తప్పులనూ సవరించాలని డిమాండ్ చేశారు. జీవో నం.29ను రద్దు చేసిన అనంతరమే పరీక్షలను నిర్వహించాలని కోరారు. ఈ క్రమంలో అభ్యర్థులంతా ఒక్కసారిగా రోడ్డుపైకి రావడంతో.. స్థానికంగా వాహనాల రద్దీ పెరిగి ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు అభ్యర్థులను అదుపులోకి తీసుకుని నగరంలోని వివిధ పోలీసు స్టేషన్లకు తరలించారు.





# ఎంపీ వద్దిరాజు కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాలాచారితో కలిసి"లా ఫర్మ్"ఆఫీసు ప్రారంభోత్సవం

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన సమీప బంధువు, ప్రముఖ న్యాయవాది బర్మా చక్రపాణికి చెందిన "లా ఫర్మ్"అడ్వొకేట్స్ అండ్ లీగల్ కన్సెల్టెంట్స్ ఆఫీసుకు ప్రారంభోత్సవం చేశారు. ఎంపీ రవిచంద్ర కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలాచారితో కలిసి నగర శివార్లలోని దూలపల్లి (కొంపల్లి) సెయింట్ మార్టిన్స్ కాలేజీ సమీపాన బుధవారం ఈ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర తన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మి దంపతులు అన్నలు వద్దిరాజు కిషన్,వద్దిరాజు దేవేందర్,అల్లుళ్లు డాక్టర్ జే.ఎన్.వెంకట్,విజయ్,సమీప బంధువు ఆకుల రాజయ్య తదితరులు హాజరై చక్రపాణి,ఆయన సోదరుడు బర్మా నాగేశ్వరరావులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, కాంగ్రెస్ నాయకులు కూన శ్రీశైలం గౌడ్, సింగిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి,మున్నూరుకాపు మహాసభ అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వర్లు, ప్రముఖ న్యాయవాదులు సీవీఎల్ నర్సింహారావు, చెరుకూరి శేషగిరిరావు,ఊసా రఘు,గుండ్లపల్లి శేషగిరిరావు,కొండూరి వినోద్, ఎంపీ వద్దిరాజు సన్నిహితులు మరికల్ పోత సుధీర్ కుమార్,ముద్దు వినోద్ తదితరులు కార్యక్రమానికి హాజరై చక్రపాణి,ఆయన సోదరుడు నాగేశ్వరరావులకు శుభాకాంక్షలు చెప్పారు



## శ్రీ శివాంజనేయ ఆలయ మహిళా కమిటీ ఎన్నిక

**నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన సింగిరెడ్డి, పద్మారెడ్డి కొత్త కిషోర్ గౌడ్**

వాయిస్ టుడే న్యూస్, అక్టోబర్ 16 బోడుప్పల్ : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎన్ఐఎన్ కాలనీ శ్రీ శివాంజనేయ స్వామి దేవాలయ నూతన మహిళా కమిటీ నియామకం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి ,మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ లు నూతన మహిళా కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ అభివృద్ధిలో మహిళలు ప్రధాన పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.శ్రీ శివాంజనేయ స్వామి దేవాలయ మహిళా కమిటీ చైర్మన్ దొంతిరి రాధిక, వైస్ చైర్మన్ దుగ్యాల లక్ష్మి, ప్రధాన కార్యదర్శి కావడపు మాధవి, కోశాధికారి గుణగంటి మంజుల, సహ కోశాధికారి పల్లె స్వప్న,సలహాదారులు గడ్డం చంద్రకళ,గంటోజు అమృత, సింగిరెడ్డి గీత, సింగిరెడ్డి హారిక, పామనుగుల్ల శ్వేత,ఇతర మహిళలను కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.



## రంగ రంగ వైభవంగా అమ్మవారి శోభయాత్ర

**దుర్గాదేవి సేవలో కమిటీ సభ్యులు**

**నియోజకవర్గంలోనే అత్యధిక ధర.. ఏడు లక్షలకు పైగా అమ్మవారి చీరలు**

ఇబ్రహీంపట్నం: అక్టోబర్ 16 (వాయిస్ టుడే) శ్రీ దుర్గా భవాని ఉత్సవ కమిటీ ఖానాపూర్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపం వద్ద వేలంలో ఏడు లక్షల వరకు పలికిన అమ్మవారి చీరలు, ముక్కుపుడక. ఇబ్రహీంపట్నం మండలం ఖానాపూర్ గ్రామంలో శ్రీ దుర్గా భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గాదేవి శరన్నవరాత్రులు ఘనంగా జరిగాయి. గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకొని ప్రజలు అమ్మవారిని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండప నిర్వహకులు సిద్ధం ప్రతాప్, సిద్దం శివకుమార్, దొంతమోని నరేష్, బొద్రమోని అరుణ్ కుమార్, పసుల లక్ష్మయ్య, ఆకుల బన్నీ, అంకనపల్లి భానుప్రసాద్ ఆధ్వర్యంలో నిత్య పూజలు, నిష్ట నియమాలతో, భక్తిశ్రద్ధలతో కొలిచి, పది రోజులపాటు చీరాసారాలతో, గాజులు ముక్కుపుడకతో అలంకరించి ఘనంగా అమ్మవారికి పూజలు అందించారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేలంలో అమ్మవారి పెద్ద చీర అత్యధికంగా లక్ష 25 వేల రూపాయలకు దొంతరమోని రాములు కైవసం చేసుకోగా, అమ్మవారి ముక్కుపుడకను అంకెనపల్లి సామయ్య 76 వేలకు సొంతం చేసుకున్నాడు. మిగతా ఎనిమిది చీరలు మొత్తం కలిపి ఏడు లక్షల పైగా ధర పలికాయని నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోనే అత్యధికంగా ధర పలికిన ఖానాపూర్ గ్రామంలోని అమ్మవారి చీరలు ముక్కుపుడ అని మండపం నిర్వాహకులు తెలిపారు. ఉత్సవ కమిటీకి ఏడు లక్షల వరకు ఆదాయం వచ్చినట్లుగా నిర్వాహకులు ప్రకటించారు. అనంతరం అమ్మవారి శోభయాత్ర రంగ రంగ వైభవంగా జరిగిందని, ఈ యొక్క కార్యక్రమాన్ని ఇంతటి ఘనవిజయం చేసినందుకు ఖానాపూర్ భక్తజనులకు, యువకులకు, ఉత్సవ కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన కమిటీ అధ్యక్ష కార్యదర్శులు. ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక శోభ కలిగి ఉండాలని, అప్పుడే మనసు సంతోషంగా ఉల్లాసంగా ఉంటుందని పేర్కొన్నారు.

## బీసీ కులగణనకు అన్ని పార్టీలు సహకరించాలి

**ప్రజలు కూడా ముందుకు వచ్చి అన్ని వివరాలు చెప్పాలి**

**బడుగు, బలహీన వర్గాల కోసమే ఈ**

**జ్యోతిరావు పూలే విగ్రహానికి పాలాభిషేకం చేసిన మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు**



అంబర్ పేట:- అక్టోబర్ 16బీ( వాయిస్ టూ డే) బీసీ కులగణనకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు అన్నారు. బడుగు, బలహీన వర్గాల కోసమే ఈ కులగణన చేపట్టడం జరిగిందని చెప్పారు. కులగణన కోసం రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అంబర్పేట అలీకేఫ్ చౌరస్తాలో గల మహాత్మా జ్యోతారావుపూలే విగ్రహానికి బుధవారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ కలిసి పాలాభిషేకం చేశారు. ఏడు బిందెలతో పాలాభిషేకం చేసిన అనంతరం వీహెచ్ మాట్లాడుతూ రాష్ట్ర క్యాబినెట్లో బీసీ కులగణన పై ఏడు నెలల క్రితం నిర్ణయం తీసుకోవడం జరిగిందని, ఏడు నెలల తరువాత జీవీ రావడంతో ఏడు బిందెల పాలతో జ్యోతిరావు పూలే విగ్రహానికి అభిషేకం చేయడం జరిగిందని తెలిపారు. దేశానికి మొదటిసారి ఒక బీసీ ప్రధానికి నరేంద్ర మోడీ రావడాన్ని స్వాగతించామని, బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాడుతుందని, బీసీ కులగణన చేపడతారని ఆశపడ్డామని తెలిపారు. అయితే నరేంద్రమోడీ ఇవన్నీ పట్టించుకోలేదని వాపోయారు. రాహుల్ గాంధీ పాదయాత్ర ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకున్నారని, 90 శాతం ఉన్న ప్రజలకు అన్యాయం జరుగుతుందని భావించి లెక్కలు తీసి ఈ కులగణన చేయాలన్నాడని పేర్కొన్నారు. రాహుల్ ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం కులగణనకు జీవీ జారీ చేసిందన్నారు. ఈ నెల 24 నుంచి కులగణన జరుగుతుందని, ఇంటికి వచ్చిన అధికారులకు ప్రతి ఒక్కరు తప్పకుండా ఇంట్లో ఉన్న వారి సంఖ్యను, కులం తదితర అన్ని వివరాలను తెలియజేయాలని సూచించారు.

## మత్తుతో జీవితం చిత్తు

**గంజాయి నిర్మూలన ధ్యేయం: ఏ ఎస్ పి శేషాద్రిని రెడ్డి**



వాయిస్ టుడే ప్రతినిధి వేములవాడ రూరల్ అక్టోబర్ 16 : బంగారు భవిష్యత్తు ఉన్న యువత గంజాయి డ్రగ్స్ మత్తులో జీవితాన్ని చెక్ చేసుకోవద్దని ఏఎస్పి శేషాద్రిని రెడ్డి అన్నారు. వేములవాడ రూరల్ పరిధిలో ఎస్సై మారుతి ఆధ్వర్యంలో డ్రగ్స్ అవేర్నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మత్తు పదార్థాలు సేవించడం వల్ల విద్యుత్ను కోల్పోయి విచక్షణ రహితంగా ప్రవర్తించడం మొదలవుతుందని పేర్కొన్నారు. మధ్య సేవించడం కూడా మత్తుకు దారితీస్తుందని ఇలా చేసి రెండు రోజుల క్రితం వికృతి దిలీప్ అనిల్ మృతి చెందిన విషయాన్ని గుర్తు చేశారు. కాయే కష్టం చేసుకుని పెంచుకున్న కుటుంబంలో యువత మద్యం గంజాయి డ్రగ్స్ అలవాటుతో ప్రాణాలను కోల్పోతే ఆ నష్టాన్ని ఎవరు పూడ్చలేరన్నారు. డ్రగ్స్ రైతు జిల్లాగా మార్చేందుకు కృషి జరుగుతుందని ఎవరైనా మీ పరిసర ప్రాంతాల్లో గంజాయి డ్రిక్స్ వాడినట్టు సమాచారం తెలిస్తే వెంటనే దగ్గర్లోని పోలీస్ స్టేషన్లకు సమాచారం అందించాలన్నారు.

## డిమాండ్ల సాధన కోసం తపాలా శాఖ విశ్రాంత ఉద్యోగుల జేఏసీ మౌన దీక్ష




అబిడ్స్ : అక్టోబర్ 16 ( వాయిస్ టుడే ) తమ డిమాండ్ల సాధన కోసం... హైదరాబాద్ అబిడ్స్ లోని డాక్ సదన్, జీపీఓ ముందు... కుటుంబ సభ్యులతో కలిసి తపాలా శాఖ విశ్రాంత ఉద్యోగుల జేఏసీ మౌన దీక్షకు దిగింది. సుప్రీం కోర్టు నిర్ధారించిన క్యాట్ ఉత్తర్వులను యథాతథంగా అమలు చేయాలని... తపాలా శాఖ విశ్రాంత ఉద్యోగుల జేఏసీ అధ్యక్షుడు ఎర్రం శెట్టి దుర్గాప్రసాద్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ ఐన తపాలా శాఖలో 1980లో... గంటకు రెండు రూపాయల చొప్పున వేతనంతో తమ సేవలను వినియోగించుకున్నారని వెల్లడించారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 383 మందిలో 40మంది చనిపోయారని తెలిపారు. తమ న్యాయబద్ధమైన హక్కుల సాధనకై మూడు దశాబ్దాలుగా పోరాటం చేస్తున్న తపాలా శాఖ పట్టించుకోకుండా... కొంతమంది ఉన్నతాధికారులు మానసిక ఆందోళనలకు, క్షోభలకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 35 ఏళ్ల న్యాయ బద్ధమైన హక్కులపై అత్యున్నత న్యాయస్థానం తీర్పు ప్రకారం... అన్ని రకాల రాయితీలు ఇవ్వడంతో పాటు... పోస్టల్ డైరెక్టరేట్ ఆదేశాలను అమలు చేయాలని కోరారు. క్యాట్ ఆర్డర్ ల ప్రకారం సర్వీస్ యొక్క క్రమబద్ధీకరణ తప్పనిసరిగా... నియామకం ప్రారంభ తేదీ నుంచి పే ఫిక్సేషన్‌లో ఉన్న అవకతవకలను వెంటనే సరిదిద్ది... ఐదవ సీపీసీ ప్రకారం ఇంక్రిమెంట్లు, పెన్షనరీ బెనిఫిట్స్ వెంటనే ఇవ్వాలని కోరారు. తమ డిమాండ్లు పరిష్కరించేత వరకు దశలవారీగా ఆందోళనలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ మౌన దీక్ష లో జేఏసీ నాయకులు పబ్బు యాదగిరి , ఇంద్రసేన రెడ్డి , కె యాదగిరి , శ్రవణ్ కుమార్ , కెవికె మోహన్ , ఎల్జిబెత్ క్రిస్టియన్ , కారుణ్య , శారదా , శ్రీ లక్ష్మి , నళిని తదితరులు పాల్గొన్నారు.



## పిర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయంలో మాయమవుతున్న విలువైన వస్తువులు

**జిల్లాలు దాటిన సామాన్లు,ట్రాక్టర్ ట్రాలీ, ఫాగింగ్ యంత్రాలు మాయం**

**దొంగలకు వెన్ను దన్నుగా నిలుస్తున్న అధికార పార్టీ నాయకులు**

**బాద్యులు ఎవరో తెలిసినా చర్యలుకు జంకుతున్న అధికారులు**

వాయిస్ టుడే న్యూస్, అక్టోబర్ 16 మేడిపల్లి : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో వింత పరిస్థితి నెలకొంది. విలువైన వస్తువులు మాయమవుతున్నా మాకెందుకు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు ఇక్కడి అధికారులు . ఫలితంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో విలువైన వస్తువులు ఒక్కొక్కటిగా మాయమవుతున్నాయి. ట్రాక్టర్ ఇంజన్లు కనబడకుండా పోవడంతో పాటు , ట్రాలీలయితే ఏకంగా వేరే జిల్లాలో దర్శనమవడం పెద్ద చర్చనీయంశంగా మారింది. పీర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయ సిబ్బంది చేతి వాటంతో ఏకంగా ట్రాక్టర్ ట్రాలీ మాయమై జిల్లాలు దాటించి అమ్ముకున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పారిశుధ్య విభాగంలో దోమల ఫాగింగ్ యంత్రాల లెక్కలతో కూడా తేడా ఉందని సమాచారం! ... సిబ్బందికి అందించే సబ్బులు, నూనెలు వంటి చిన్న వస్తువులలో చేతివాటం ఎంతో..? పెద్ద స్థాయిలో అధికారి అండ లేనిదే ఇది సాధ్యమ అని ప్రజల అనుమానం వ్యక్తం చేస్తున్నారు.ఎవరు చేసారో తెలిసినా రికవరీ చేయని వైనం...చర్యలు తీసుకోవటానికి జంకుతున్న కార్పొరేషన్ అధికారి, కారణం అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, అధికార పార్టీ నియోజకవర్గ నాయకులేనా..? మరెందుకు చర్యలు తీసుకోవడం లేదు... అడ్డుకుంటున్న నాయకులు ఎవరు..? అసలు పాలక వర్గం, అధికారులు ఎం చేస్తున్నట్లు..? అడ్మినిస్ట్రేషన్ పై అవగాహన లేక ఎక్కడి సమస్యలు అక్కడే వదిలేయడంతో... పనుల్లో జాప్యం వల్ల ఇప్పటికే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికార పార్టీ పాలక వర్గం పనుల, విధుల నిర్వహణపై దృష్టి పెట్టాలని, గతంలో ఇక్కడ పనిచేసిన సానిటేషన్ ఇన్స్పెక్టర్ బిల్లుల చెల్లింపులో లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారుల అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే అది పునరావృత్తం కాకుండా ప్రస్తుతం కార్పొరేషన్ లో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని బాద్యులను గుర్తించి చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ ప్రధానకార్యదర్శి ఎడవెల్లి రఘువర్ధన్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ ని కలసి డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు, బాలరాజు, వెంకట్, యసారం శ్రీనివాస్, జగన్ రెడ్డి, మల్లం వెంకటేష్, శివరాజు, నాయకులు అక్కల శ్రీను, నాగరాజు, తిరుమలేష్, సోమేశ్, మురళి, కిరణ్ నాయక్, రాధాకృష్ణ, సురేష్, బాలరెడ్డి, రమేష్, పాషా, నర్సయ్య, రామకృష్ణ, సురేందర్ రెడ్డి, అశోక్, సతీష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## లంబాడీలకు వెంటనే మంత్రి వర్గంలో చోటు కల్పించాలి

**ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరసింహ నాయక్ డిమాండ్**



వాయిస్ టుడే న్యూస్, అక్టోబర్ 16 మేడిపల్లి :ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరసింహ నాయక్ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 9 మాసాలు గడిచిన గాని ఇంతవరకు మా లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వకపోవడం సరికాదని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా స్పందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో మా లంబాడీలు కీలక పాత్ర పోషించారు, తెలంగాణ రాష్ట్ర మొత్తంలో 12% మంది గిరిజనులు ఉన్నాగాని ఇంతవరకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రకటించకపోవడం బాధాకరం, త్వరలో రాష్ట్ర ప్రభుత్వం విస్తరించే క్యాబినెట్ లో తప్పకుండా మా లంబాడీలకు వెంటనే మంత్రి పదవి ప్రకటించాలి, ప్రకటించని ఎడల మా లంబాడీలంతా కలిసి సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తాం, రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకీ గుణపాఠం చెప్తాం, అలాగే మా హక్కుల కొరకు రాష్ట్రవ్యాప్తంగా తప్పకుండా పోరాటం చేస్తామని ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరసింహ నాయక్ తెలిపారు.



## పిర్జాదిగూడలో సమీకృత వ్యర్థాల శుద్ధికరణ డంపింగ్ యార్డ్ సందర్శన

వాయిస్ టుడే న్యూస్, అక్టోబర్ 16 మేడిపల్లి : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సమీకృత వ్యర్థాల శుద్దీకరణ డంప్ యార్డ్ సందర్శనలో మేయర్ అమర్ సింగ్, కమిషనర్ తిల్లేశ్వరరావు, ఐటీసీ మరియు మిట్సులో %ఒ% కో. ఎల్. టీ.డి .ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్శనలో కార్పొరేటర్ పిట్టల మల్లేష్,సీనియర్ నాయకులు ఈశ్వర్ రెడ్డి, యాసారం మహేష్,జపాన్ మిట్స్ లో %ఒ% కో .ఎల్.టీ.డి .జనరల్ మేనేజర్ యైత సాన్ ,అసిస్టెంట్ జనరల్ మేనేజర్ మహాదని సాయికేత్ (ఢిల్లీ ),ఐటీసీ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎస్ .ఉమకంత్ మరియు ఐటీసీ.ఎన్విరాన్మెంటల్ ఆఫీసర్ కిషోర్ గౌడ్ పాల్గొన్నారు.మేయర్ అమర్ సింగ్ మాట్లాడుతూ..పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సమీకృత వ్యర్థాల శుద్దీకరణకు సంబంధించిన ప్రాధాన్యతను మరియు స్వచ్ఛతకు సంబంధించిన ప్రాముఖ్యతను వివరించారు. స్వచ్ఛ పీర్జాదిగూడ నగరంగా నిర్మాణంలో తమ వంతు సంపూర్ణ సహకారం అందిస్తామని స్పష్టం చేశారు.



రంగారెడ్డి జిల్లా లైబ్రరీ గ్రంథాలయ చైర్మన్గా నియమించిన మధుసూదన్ రెడ్డి గారిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన..బిసి రవాణా సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మణికొండ లక్ష్మి శ్రీ జైపాల్ రెడ్డి ఖానాపూర్ మల్లేష్ నాయకులు పాల్గొన్నారు. - (వాయిస్ టుడే) రాజేంద్రనగర్



## శివమ్మ పాపిరెడ్డి హిల్స్ ఉమ్మడి బస్తీల డెవలప్మెంట్ ఫెడరేషన్ సొసైటీ నూతన కార్యవర్గ ఎన్నికైన కమిటీ

జూబ్లీహిల్స్ అక్టోబర్ 16( వాయిస్ టుడే) రహమత్ నగర్ డివిజన్ ఎస్పిఆర్ హిల్స్ లో బుధవారం రోజు 16వ తేదీ న నూతన కమిటీ ఏర్పాటు పై సమావేశం ఏర్పాటు చేశారు.. ఎస్ పి ఆర్ హిల్స్ ఉమ్మడి శివమ్మ పాపిరెడ్డి హిల్స్ ఉమ్మడి బస్తీల డెవలప్మెంట్ ఫెడరేషన్ సొసైటీ వారు మాట్లాడుతూ గురుదేవుడు పేదల పాలిటి ఆత్మబంధువు పి జనార్దన్ రెడ్డి మాజీ మంత్రి వర్యులు గారి ప్రోత్సాహంతో 1994 సంవత్సరంలో 448 మెంబర్స్ తో రిజిస్టర్ సమోదయిందని పునర్జీవము పోసుకొని మేము ముక్తా కంటముతో సుదీర్ఘముగా సమాలోచనచేసి అందరూ కలిసి పరస్పర సహకారంతో అభివృద్ధి చేసుకున్నట్టుగా అభివృద్ధి చేసుకొనటకు గాను ఒకరి మేకల ఒకరి మేకల మరొకరి ప్రేమ భావనములు కలిగించుటకు గాను సెంట్రల్ కమిటీ అనబడే ఉమ్మడి బస్తిలా అభివృద్ధి కమిటీని పూర్ణ రుద్దించి ఇట్టి ఫెడరేషన్ సొసైటీ కి అధ్యక్షునిగా మహాత్మా నగర్ వ్యవస్థాయకుడు జంగిటి పుల్లని జ్ఞానేశ్వర్ ను అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు ..రహమత్ నగర్ కార్పొరేటర్ సిఎన్ రెడ్డి సహకారాలు మరియు ఆదేశాల మేరకు ఎస్పిఆర్ హిల్స్ లోని నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ..ఎస్ పి ఆర్ హిల్స్ లోని 25 బస్తీలతో ఏర్పడింది ఈ ప్రాంత ప్రజలు సూచించే కార్యక్రమాలతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు మా స్థానిక నాయకుడైన కార్పొరేటర్ సిఎన్ రెడ్డి సహకారంతో మా యొక్క సమస్యలను పరిష్కరించుకుంటాము వారికి కోరుతున్నాము .ముఖ్యంగా మంచినీటి మరియు డ్రైనేజ్ పైప్ లైన్ పనుల కొరకు ప్రజల సమస్యలను ఏమున్నా కార్పొరేటర్ గారిని తెలియజేస్తామని తెలిపారు. ఈ కమిటీలో సలహాదారులను ఉపాధ్యక్షులను వర్కింగ్ ప్రెసిడెంట్ లను వర్కింగ్ ప్రెసిడెంట్ ను ఉప కార్యదర్శి లకు కార్యదర్శిలను ఆర్గనైజ్ సెక్రటరీలను కోశాధికారిని నియమించుకొని ప్రకటించుటకు ఈ సమావేశం ఏర్పాటు చేశామని తెలిపారు.




## ఎల్లారెడ్డి పేట పోలీసుల పనితీరు భేష్

వాయిస్ టుడే ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 16: ఎల్లారెడ్డి పేట పోలీస్ సర్కిల్ పరిధిలో నేరాల సంఖ్య తగ్గిందని, పోలీసుల పనితీరు భేష్ అని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ తెలిపారు. ఎల్లారెడ్డి పేట పోలీస్ స్టేషన్ ను, సర్కిల్ కార్యాలయాన్ని ఎస్పి తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. వివిధ కేసుల్లో పోలీస్ లు స్వాదీనం చేసుకున్న వాహనాలను ఎస్పి పరిశీలించారు. స్టేషన్ లోని గదులను, సెల్ ను పరిశీలించిన ఎస్పి అఖిల్ మహాజన్ రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ కి స్టేషన్ లోని పోలీసులకు నేరాల నియంత్రణకు చేపట్టవలసిన చర్యలను వివరించారు. పోలీసులతో గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఎస్పి మాట్లాడుతూ. మండలములో సీనియర్ ఆంధ్రప్రభ జర్నలిస్టు శ్రీనివాస్ రాజు రాచర్ల బొప్పాపూర్ లో ప్రభుత్వ నిధులతో నిర్మించిన ఫ్రెండ్స్ యూత్ క్లబ్ లో రక్షిత మంచి నీటి ప్లాంట్ ఏర్పాటు చేయాలని వార్త వ్రాయడం, గ్రామ సమస్యల పై నిర్భయంగా వార్త లు వ్రాస్తున్న శ్రీనివాస్ రాజు ను ఫ్రెండ్స్ యూత్ క్లబ్ సభ్యులు వర్ష కృష్ణ హరి, చింతల ధర్మయ్యలు బెదిరించి, దూసించారని ఫిర్యాదు మేరకు ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలనీ ఎస్ ఐ రమాకాంత్ ను ఆదేశించారు. జర్నలిస్టుల ను దుశించినా, దాడులకు తెగ బడ్డా కేసులు పెడతామని, జర్నలిస్టులకు రక్షణ కల్పిస్తామని ఎస్పి అఖిల్ మహాజన్ హామీ ఇచ్చారు.

మండలంలో గంజాయి విక్రయాలు, రవాణా జరుగుతున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎస్పి వెంట సిఐ బి.శ్రీనివాస్, ఎస్ఐ రమాకాంత్ తో పాటు సిబ్బంది వున్నారు.



## మాకు న్యాయం చేయండి

### మంత్రి సీతక్కతో గురుకుల అభ్యర్థుల గోడు...

దంతాలపల్లి అక్టోబర్16(వాయిస్ టుడే):- గురుకుల నియామకాల్లో తమకు న్యాయం చేయాలని మహబూబాబాద్ జిల్లా కు చెందిన అభ్యర్థులు మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేశారు.మంగళవారం, మహబూబాబాద్ జిల్లా నుండి గాంధీభవన్ కి వెళ్లి వచ్చిన అభ్యర్థులు స్థానిక మండల కేంద్రంలో బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం కాంగ్రెస్ ప్రభుత్వం గాంధీభవన్లో నిర్వహిస్తున్న "మంత్రులతో ముఖాముఖి" కార్యక్రమానికి మంగళవారం నాడు పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖామాత్యులు సీతక్క హాజరు కాగా గురుకుల 1:2 అభ్యర్థులు మంత్రికి తమ గోడు వెళ్లబోసుకున్నామన్నారు . ఇటీవల చేపట్టిన గురుకుల నియామకాల్లో డిగ్రీ, జూనియర్ లెక్చరర్లు మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ పోస్టులకు సంబంధించి కామన్ పేపర్ తో పరీక్ష నిర్వహించడం వలన, ఒకే అభ్యర్థికి రెండు మూడు ఉద్యోగాలు రావడం జరిగిందనీ, వారికి పోస్టింగ్ ఆర్డర్ ఇచ్చే క్రమంలో డిసెండింగ్ ఆర్డర్ (పై స్థాయి ఉద్యోగం నింపిన తర్వాత కింది స్థాయి ఉద్యోగం నింపడం) పాటించకపోవడం వలన నోటిఫికేషన్ లో పేర్కొన్న 9210 పోస్టులలో దాదాపు 3 వేల పోస్టుల దాకా బ్యాక్లాగ్ పోస్టులుగా మిగిలే అవకాశం ఉందని, దానితో మెరిట్ లో ఉన్నటువంటి వారికి తీవ్రమైన అన్యాయం జరుగుతుందని, వారు జీవితాలు కోల్పోవాల్సి వస్తుందని, తమకు న్యాయం జరిగేలా చూడాలని వినతిపత్రం అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన తూము విజయ్ మనోహర్ తో పాటు శ్రీనివాస్, జగన్మోహన్, అభి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్ల పంపిణీ

### గౌడ సోదరులకు రక్షణ కవచం
### ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి
### ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి




ఇబ్రహీంపట్నం: అక్టోబర్ 16 (వాయిస్ టుడే) గీత కార్మికులు ప్రమాదాల బారిన పడకుండా కాటమయ్య రక్షక కవచం కిట్టు ఉపయోగపడుతుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. బుధవారం ప్రజా భవన్ కార్యాలయంలో కాటమయ్య రక్షక కవచ కిట్లను గీత కార్మికులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గీత కార్మికులకు అవసరమైన సహాయం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. గౌడ సోదరులు కులవృత్తులను మరవదని చాలామందికి అదే ఉపాధిగా ఉంటుందని ఆయన తెలిపారు. గంజాయి భారిన పడుతున్న వారి పై పోలీసులు తగుచర్యలు తీసుకోవాలని సూచించారు. యువత గంజాయి భారిన పడకుండా తల్లితండ్రులు పిల్లల పై శ్రద్ధ చూపాలని, కల్లుకు వచ్చే వారిదగ్గర గంజాయి ఆనవాలు ఏమైనా కనిపిస్తే వెంటనే డయల్ 100 కానీ, ఎక్సైజ్ అధికారులకు కానీ కాల్ చేసీ చెప్పాలని, గంజాయి నుండి యువతను కాపాడాలని అన్నారు. ప్రభుత్వ భూముల్లో తాటి, ఈత వనాలను పెంచే దిశగా ప్రయత్నం చేస్తానని చెప్పారు. ప్రతీ గీతా కార్మికుడికి గుర్తింపు కార్డులను ఇస్తామని అన్నారు. 50 ఏండ్లు దాటిన గీతా కార్మికులకు పింఛన్లు ఇస్తామని తెలిపారు. చెట్టుపై నుంచి జారి పడిపోయి, ప్రమాదాల బారిన పడకుండా కాటమయ్య రక్షణ కవచం కిట్లను అందిస్తున్నామని వీటిని మీరు తాటి చెట్టు ఎక్కేటప్పుడు తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు. దీంతో మీరు చెట్టుపై నుంచి జారి పడకుండా మీకు రక్షణగా ఉంటుందని ఆ కారణంగానే మీకు అందించడం జరిగిందని తెలిపారు. గీత కార్మికులకు ఇప్పటికే పెన్షన్ అందిస్తున్నామని, ప్రమాదాలు జరిగితే పరిహారం అందిస్తున్నామని తెలిపారు. గంజాయి పట్ల జాగ్రత్త ఉండాలని అన్నారు. ఇలాంటి వాటిని నిర్మూలించడం కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులో ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమం అంశంలో వెనకాడటం లేదని అన్నారు. సామూహికంగా పెద్ద ఎత్తున ఈత చెట్లు పెంచే అవకాశాలను పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 400 మంది గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచ కిట్లను ప్రభుత్వం పంపిణీ చేస్తుందని, ఇందులో భాగంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గాలలో ఎంపిక చేసిన 400 మందికి రక్షక కిట్లను పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కరచారి, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, అబ్కారీ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న మంత్రి కొండా

### జాతీయ పండుగగా గుర్తించే దాకా ప్రభుత్వం పట్టువదలదు
### రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం ప్రగతి బాటలో పయనించాలి: మంత్రి కొండా సురేఖ



వాయిస్ టుడే, ఉమ్మడి వరంగల్: ములుగు జిల్లాలలో కొలువైన వనదేవతలు సమ్మక్క సారలమ్మ లను రాష్ట్ర అటవీ, పర్యావరణ మరియు దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ మురళీధర్ రావు దంపతులు కూతురు సుస్మిత పటేల్, అల్లుడు అభిలాష్, మనవడు శ్రీయాన్ష్ మురళీకృష్ణతో కలిసి బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు నిలువెత్తు బంగారం సమర్పించి తమ మనవడి తలనీలాలు తీశారు. అనంతరం సమ్మక్క సారక్కల గద్దెల వద్ద మొక్కులు చెల్లించుకున్నారు. సమ్మక్క పూజారులు మంత్రి కి అమ్మవార్ల చీరె, పసుపు కుంకుమలను అందించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ.. మేడారం సమ్మక్క సారక్క జాతరను జాతీయ పండుగగా గుర్తించే దాకా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టువదలదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన జాతరను దిగ్విజయవంతంగా చేపట్టిందని గుర్తు చేశారు. దేవాదాయ శాఖ తరఫున మంత్రిగా తాను, గిరిజన బిడ్డ మంత్రి సీతక్క సమ్మక్క సారక్క జాతర ప్రాంత అభివృద్ధి కోసం, సౌకర్యాల కల్పన కోసం కృషి చేస్తున్నామని మంత్రి సురేఖ తెలిపారు. తమ కులదైవమైన సమ్మక్క సారక్కలను ప్రతియేడు దర్శించుకోవడం ఆనవాయితీగా కొనసాగుతున్నదని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం ప్రగతి బాటలో పయనించాలనీ, రాష్ట్ర ఆర్థిక కష్టాలు గట్టెక్కాలనీ మంత్రి సురేఖ ప్రార్థించారు. రాష్ట్ర ప్రదాత అయిత సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఆశయాల సాధనకు వనదేవతలు శక్తిసామర్థ్యాలను ప్రసాదించాలని మంత్రి సురేఖ ఆకాంక్షించారు. మంత్రికి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, ఉన్నతాధికారులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటుచేశారు.



## సీఎం కప్ క్రీడాజ్యోతిని ప్రారంభించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా...

### రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించడానికే సీఎం కప్

వరంగల్ ( వాయిస్ టుడే ) అక్టోబర్ 16: గ్రామీణ స్థాయి నుండి యువ క్రీడాకారుల ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ నెలలో సీఎం కప్ పోటీలు నిర్వహిస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. సీఎం కప్ క్రీడోత్సవాలకు సంబంధించిన క్రీడాజ్యోతి ర్యాలీ బుధవారం ఉదయం వరంగల్ కు చేరుకుంది. క్రీడాజ్యోతి ర్యాలీకు వరంగల్ లోని పోచమ్మ మైదానం వద్ద జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, డిసిపి రవీందర్ ఘన స్వాగతం పలికి అనంతరం ర్యాలిని ప్రారంభించారు. ఈ సందర్బంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించడానికి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా వారు త్వరలో నిర్వహిస్తున్న సీఎం కప్గురించి చైతన్యం కల్పించి పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుండి ఎక్కువ క్రీడాకారులు పాల్గొనే విధంగా అవగాహన కల్పించడమే ఈ ర్యాలీ యొక్క ముఖ్య ఉద్దేశ్యమని ఆమె అన్నారు.

మన జిల్లా నుండి ప్రపంచ స్థాయిలో రాణించే విధంగా క్రీడాకారులు తయారు కావాలని, ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకుని క్రీడల్లో మన జిల్లాకు, రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని సూచించారు. గ్రామీణ స్థాయి నుండి యువత పెద్ద ఎత్తున సీఎం కప్ క్రీడలలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సీఎం కప్ టార్చ్ ర్యాలీ పోచమ్మ మైదానం నుండి ఎం జి ఎం మీదుగా హనుమకొండ వేయి స్తంభాల దేవాలయం వరకు అట్టహాసంగా సుమారు 800 మంది క్రీడాభిమానులతో క్రీడాజ్యోతి ర్యాలీ సాగింది. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సీఎం కప్ క్రీడా జ్యోతిని వేయి స్తంభాల దేవాలయం వద్ద హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిసిపిలు రవీందర్, షేక్ సలిమా, జిల్లా యువజన క్రీడల అధికారి సత్యవాణి, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్యాట్రన్ వరద రాజేశ్వర్ రావు, జనరల్ సెక్రెటరీ కైలాష్ యాదవ్, పెట్టా అసోసియేషన్ అధ్యక్షుడు వెంకన్న, కార్యదర్శి రఘువీర్, స్థానిక ప్రజా ప్రతినిధులు,జిల్లా అధికారులు, వివిధ క్రీడా సంఘ బాధ్యులు, పాఠశాలల పిటి, పిఈటీలు సిబ్బంది, క్రీడాకారులు, యువతి, యువకులు, విద్యార్థి, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కోనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలి: అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్



వాయిస్ టుడే ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల జిల్లా అక్టోబరు 16: రైతులు నాణ్యమైన, ఆరబెట్టిన వరి ధాన్యాన్ని వరి కోనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ అన్నారు. బుదవారం రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం, అవునూరు, ఎల్లారెడ్డిపేట మండలం పదిర, వెంకటాపూర్ గ్రామలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడుతూ రైతులు పండించిన పంటను కోనుగోలు చేసేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని జిల్లా వ్యాప్తంగా 258 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతున్నదని పేర్కొన్నారు.

రైతులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ (FAQ) నిబంధనల ప్రకారం నాణ్యమైన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, 17 శాతం కన్న తక్కువ తేమ ఉండేలా చూసుకోవాలని తాలు, రాళ్ళు, మట్టి గుల్లలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఏ.గ్రేడ్ ధాన్యానికి రూపాయలు2320/- కామన్ గ్రేడ్ ధాన్యానికి రూపాయలు 2300/- రూపాయలు ధర ప్రభుత్వం నిర్ణయించిందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తెలిపారు.

రైతులు ధాన్యాన్ని తీసుకు వచ్చేటప్పుడు వారి వెంట పట్టాదారు పాసుపుస్తకాలు, ఆధార్ కార్డు తప్పనిసరి తీసుకురావాలని అన్నారు.వరి ధాన్యం కొనుగోలు లో సెంటర్ నిర్వాహకులు ఎలాంటి అవకతవకలు పాల్పడిన వారి పై తగు కటిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ.శేషాద్రి, అదనపు డిఆర్డిఓ శ్రీనివాస్, జిల్లా సహకార అధికారి రామకృష్ణ , సివిల్ సప్లై అధికారి వసంత లక్ష్మి, రజిత, తాసిల్దార్ సురేష్ , మార్కెట్ కమిటీ చైర్మన్ సబీరా బేగం, సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, సెస్ డైరెక్టర్ వరుస కృష్ణ హరి, సంఘ వైస్ చైర్మన్, జంగిటి సత్తయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రామ్ రెడ్డి, సంఘ డైరెక్టర్ దొమ్మాటి నర్సయ్య, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు షేక్ గౌస్, AMC డైరెక్టర్, పొన్నాల తిరుపతిరెడ్డి, మెండే శ్రీనివాస్, బుచ్చ గౌడ్, ఏనగందుల నర్సింలు, సంఘ సెక్రటరీ కిశోర్ కుమార్, స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు , సెంటర్ నిర్వాహకులు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలి: కలెక్టర్ ప్రావీణ్య

## క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకు సీఎం కప్ పోటీలు: సీపీ

## ర్యాలీలో భారీగా పాల్గొన్న యువత, పోలీస్ అధికారులు



వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: గ్రామీణ స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయి వరకు క్రీడల్లో విద్యార్థులు, యువత రాణించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. క్రీడాకారులను పల్లె నుండి ప్రపంచ స్థాయి ఛాంపియన్లుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో బుధవారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సీఎం కప్-2024 టార్చ్ ర్యాలీని వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుంచి క్రీడాకారుల ప్రతిభను ప్రపంచ స్థాయి వరకు రాణించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ ను నిర్వహిస్తుందన్నారు. త్వరలో ప్రారంభమయ్యే సీఎం కప్ పోటీలలో గ్రామ స్థాయి నుండి జాతీయ స్థాయి వివిధ క్రీడాంశాలలో క్రీడాకారులు రాణించి అంతర్జాతీయ స్థాయిలోనూ ప్రతిభను చాటాలన్నారు.

అనంతరం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకు ప్రభుత్వం సీఎం కప్ పోటీలను నిర్వహిస్తుందని అన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు యువత సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వరంగల్ నుండి వచ్చిన సీఎం కప్ టార్చ్ ను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, జిల్లా యువజన, క్రీడల అధికారి గుగులోత్ అశోక్ కుమార్, ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎండి అజీజ్ ఖాన్, తదితరులు స్వీకరించి వేయి స్తంభాల గుడి వద్ద నుండి అధిక సంఖ్యలో తరలి వచ్చిన క్రీడాకారులు, క్రీడాభిమానులు, యువకులు సీఎం కప్ టార్చ్ తో ర్యాలీగా హనుమకొండ కలెక్టరేట్ వైపు బయలుదేరారు. ఈ ర్యాలీ వేయి స్తంభాల దేవాలయం వద్ద నుండి హనుమకొండ చౌరస్తా, పోలీస్ కమీషనరేట్ జంక్షన్, అంబేద్కర్ జంక్షన్, కాళోజీ జంక్షన్, వరంగల్ కలెక్టరేట్, అదాలత్ మీదుగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్ వరకు సాగింది. ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో క్రీడాకారులు, విద్యార్థులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు. సీఎం కప్ టార్చ్ ర్యాలీ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక కళాకారులు పలు గీతాలను ఆలపించి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ అధికారులు ఏ. ఎన్.కె గోకుల్, నోడల్ ఆఫీసర్ కన్నం మధు, రతన్ బోస్, తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్ అసోసియేషన్ కార్యదర్శి సారంగపాణి, అథ్లెటిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎర్రబెల్లి వరద రాజేశ్వర్ రావు, రాష్ట్ర హ్యాండ్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి పవన్ కుమార్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రమేష్ రెడ్డి, ఖో ఖో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి శ్యామ్, వరంగల్ నిట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ రవికుమార్, కేయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సిపల్ ఎ.టి.బి.టి ప్రసాద్, పలువురు పోలీస్ అధికారులు, ట్రైనీ కానిస్టేబుళ్ళు పాల్గొన్నారు.



# గ్రామ మంచి నీటి సహాయకులకు శిక్షణ

తొర్రూర్ అక్టోబర్ 16 వాయిస్ టూడే: తొర్రూర్ ,పెద్ద వంగర మండలాల లోని పలు గ్రామాల కు చెందిన గ్రామ మంచి నీటి సహాయకుల కు నాలుగు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మిషన్ భగీరథ శాఖ ఏఈ పి.వెంకటేశ్వరరెడ్డి తెలియ చేశారు.బుధవారం పట్టణం లోని మంచి నీటి సహాయకుల కు నీటి సరఫరా పై అవగాహన కల్పించారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ.,గ్రామాల లో నీటి సరఫరా చేసేందుకు గ్రామాని కి ఒకరు చొప్పున ఎంపిక చేసి చేతి పంపుల నిర్వాణ,నల్లాల లీకేజీ లు,బోర్లు,బావుల లో ఉన్న మోటర్లు, స్టార్టర్లు,వైర్లు,ఫీజుల పై అవగాహన కల్పించడం,జరిగిందన్నారు.గ్రామాల లో నాణ్యమైన నీటి ని ఇచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.కార్యక్రమం లో మిషన్ భగీరథ శాఖ యాకుబ్ పాషా,ల్యాబ్,టెక్నీషియన్-భాగ్యలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# హనుమాండ్ల ఝాన్సీ-రాజేందర్ రెడ్డిలను పరామర్శించిన విశ్రాంత ఉద్యోగులు



తొర్రూర్ అక్టోబర్ 16 వాయిస్ టూడే : తొర్రూర్ డివిజన్ కేంద్రం లోని విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఇట్టే సోమారెడ్డి అధ్యక్షతన పాలకుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ-,రాజేందర్ రెడ్డి విశ్రాంతి తీసు కుంటున్న వారిని పరామర్శించి వారి క్షేమ సమాచారాలు తెలుసు కొని మీరు త్వర గా కోలు కోవాలని వారికి మనో ధైర్యాన్ని నింపి శాసన సభ్యురాలు యశస్వినిరెడ్డి తో మాట్లాడి వారికి ఎల్ల వేళలా సహాయ సహకారాలు అందిస్తారని తెలియ పరచి త్వర గా కోలు కొని ప్రజా క్షేత్రము లో తిరగాలని భగ వంతుని మనసారా వేడుకుంటున్నాము అని తెలియ పరిచిన విశ్రాంత ఉద్యోగులు అనుమాండ్ల ఝాన్సీరెడ్డి ని,పాలకుర్తి ఎంఎల్ఎ యశస్వినిరెడ్డి ని హైదరాబాద్ లో కలిసిన విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఇట్టె సోమారెడ్డి దేవిడి వెంకట్ రెడ్డి,భూపాల్ రెడ్డి,కాలుసాని శ్రీనివాస్ రెడ్డి,మాసిరెడ్డి,ఎండి యాకుబ్, చెన్నోజు విజయ్ కుమార్, వీరభద్రం లు,ఝాన్సీరెడ్డి త్వర గా కోలు కోవాలని అభిలాసించినారు,రిపోర్టర్-భద్రయ్యచారి,తదితరులు,పాల్గొన్నారు.

# త్వరలో సీఎం రేవంత్ రెడ్డికి శిక్ష ఖాయం

**రేవంత్ రెడ్డి ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ**

**రాష్ట్ర పాలన పిచ్చోడి చేతిలో రాయిలాగున్నది**

**రెసిడెన్షియల్ పాఠశాలలకు అద్దె చెల్లించపోవడం విడ్డూరం**

**కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి మాలల పక్షపాతి**

**నియోజకవర్గ అభివృద్ధి నిరోధకుడు కడియం శ్రీహరి**

**ముఖ్యమంత్రికి సహచర మంత్రుల సహకారం లేదు**

**దమ్ముంటే కడియం రాజీనామా చేసి ఎన్నికల్లో నిలబడాలి**

**మాజీ ఉపముఖ్యమంత్రి డాక్టర్ రాజయ్య..**



వాయిస్ టుడే, ఉమ్మడి వరంగల్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ అని.. ఓటుకు నోటు కేసులో త్వరలో శిక్ష పడడం ఖాయం అని మాజీ ఉప ముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య తెలిపారు. బుధవారం స్టేషన్ ఘనపూర్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాజయ్య మాట్లాడుతూ పది నెలల్లో ఢిల్లీకి 25 సార్లు వెళ్లి 75 వేల కోట్ల రూపాయలు అప్పు తీసుకొచ్చిన ఘనత రేవంత్ రెడ్డి ది అని అన్నారు. 10నెలల రేవంత్ రెడ్డి పాలనలో పిచ్చోడి చేతిలో రాయిలా పాలన ఉందని రాజయ్య ఎద్దేవాచేశారు. కడియం శ్రీహరి పార్టీ మారడం చట్టానికి, రాజ్యాంగానికి వ్యతిరేకం అని రాజయ్య మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం హైడ్రా పేరుతో అమాయకులను మోసం చేస్తున్నదని దుయ్యబట్టారు. మూసి సుందరీ కరణ పేరుతోనే అందులోనే కాంగ్రెస్ పార్టీ కూడా కొట్టుకపోయే పరిస్థితి ఏర్పడిందని.. గూట్లో రాయి తీయని వాడు ఏట్లో రాయితీ తీస్తానన్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరిస్థితి ఉందన్నారు. ప్రస్తుతం ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలకు అద్దె చెల్లించడం లేదు కానీ నియోజకవర్గానికి ఒకటి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మిస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు మాజీ ఎమ్మెల్యే రాజయ్య. రెసిడెన్షియల్ స్కూళ్ళకు భవనాలు అద్దెకిచ్చిన యజమానులు విద్యార్థులను లోనికి రాకుండా బయటికి పంపిస్తున్నారని, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పేరుతో మిగతా విద్యాసంస్థలను ఏం చేయాలనుకుంటున్నారు రాజయ్య ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

మాలల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి అని.. అన్ని రాష్ట్రాల కన్నా ముందు అసెంబ్లీలో ఆర్డినెన్స్ తెచ్చి పక్కకు పెట్టారని డాక్టర్ రాజయ్య ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతులకు ఇప్పటివరకు భరోసా ఇవ్వలేదు.. మహిళలకు 25 ఆర్థిక సహాయం ఏమైంది.. ఆడపిల్లలకు స్కూటీ ఎప్పుడు ఇస్తారు అని నిలదీశారు. నియోజకవర్గ అభివృద్ధి నిరోధకుడు కడియం శ్రీహరి 10 నెలల్లో కడియం శ్రీహరి ఒక్క రూపాయి అభివృద్ధికి శంకుస్థాపన చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసి గెలుస్తాననే దమ్ము ధైర్యం ఉంటే రాజీనామా చేసిరా బిఆర్ఎస్ పార్టీ నుండి నేను నీపై పోటీ చేసేందుకు సిద్ధం అని రాజయ్య సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డికి సహచర మంత్రుల సహకారం లేదని.. ప్రజాపాలన అని ముందుకు వచ్చి రేవంత్ రెడ్డి ప్రజా ద్రోహిగా ముద్ర వేసుకున్నాడన్నారు. ప్రజా సంక్షేమం కోసం కాకుండా విలాసాల కోసం అధికారిక హెలికాప్టర్ వాడుకుంటున్నారని రాజయ్య ఆగ్రహించారు. అభివృద్ధి పేరుతో కడియం శ్రీహరి నియోజకవర్గాన్ని, ప్రజలను మరోసారి మోసం చేయాలని చూస్తున్నాడని.. 15 సంవత్సరాల కేబినెట్ మంత్రిగా పనిచేసిన కడియం నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి శూన్యం అని రాజయ్య మండిపడ్డారు. నియోజకవర్గానికి టెక్స్టైల్ పార్క్ రాకుండా చేసిన ద్రోహి కడియం శ్రీహరి.. లింగంపల్లి రిజర్వాయర్ రాకుండా చేసిన దుర్మార్గుడు కడియం శ్రీహరి.. అభివృద్ధి నిరోధకుడు కడియం.. అభివృద్ధి గురించి మాట్లాడడానికి సిగ్గుండాలని రాజయ్య ఎద్దేవా చేశారు. టిఆర్ఎస్ లో ఉన్నన్ని రోజులు కేసీఆర్ ను పొగుడుతూ పార్టీ మారిన తర్వాత జిత్తుల మారి నక్కలాగా ప్రవర్తిస్తున్నాడు. నువ్వు రాజీనామా చేస్తే వచ్చే ఉప ఎన్నికల్లో నిన్ను ఓడించేందుకు కాంగ్రెస్ శ్రేణులు సిద్ధంగా ఉన్నారని మాజీ ఉప ముఖ్యమంత్రి డాక్టర్ రాజయ్య తెలియజేశిరు



# జర్నలిస్టులపై దాడుల నివారణకు కమిటీలను నియమించాలి

వరంగల్ ( వాయిస్ టుడే ) అక్టోబర్ 16: జర్నలిస్టులపై జరుగుతున్న దాడుల నివారణ కోసం జర్నలిస్టుల దాడుల నివారణ కమిటీలను ఏర్పాటు చేయాలని కొడుతూ తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టిఎస్ జెయు) ఆధ్వర్యంలో బుధవారం నాడు తెలంగాణ ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్ డిపార్ట్ మెంట్ (ఐ అండ్ పిఆర్) కమీషనర్ హనుమంతరావును కలసి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమం లో నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ ఇండియా ఎన్ యుజె(ఐ) జాతీయ ఉపాధ్యక్షులు నారగౌని పురుషోత్తం, తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టిఎస్ జెయు) రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మెరుగు చంద్రమోహన్, తోకల అనిల్ కుమార్, రాష్ట్ర నాయకులు చాప రవీందర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాడుల నివారణ కోసం రాష్ట్ర స్థాయితో పాటు అన్ని జిల్లాలలో కమిటీలను పునరుద్ధరించాలని కోరారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించే విషయంలో ప్రభుత్వమే స్వయంగా జర్నలిస్టుల నుంచి దరఖాస్తులు స్వీకరించి ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. జర్నలిస్టుల హక్కులను హరిస్తున్న ప్రభుత్వ ఉత్తర్వులు 239నీ తక్షణమే రద్దు చేయాలని వారు కోరారు.

అనేక సంవత్సరాలుగా చిన్న పత్రికలో ఎంప్యానల్ మెంట్ జరగకపోవడం వల్ల చిన్న పత్రికల యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే చిన్న పత్రికలను ఎంప్యానల్ మెంట్ చేయాలని, అదేవిధంగా ఏబిసిడి వర్గీకరణను తొలగించాలని వారు కోరారు. చిన్న పత్రికలతో పాటు మీడియాకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రెస్ అండ్ మీడియా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కోట్ల రూపాయలు ఖర్చు పెట్టామని చెబుతున్న నేపథ్యంలో జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై సమగ్ర నివేదికతో శ్వేత పత్రం విడుదల చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల ఆరోగ్య సంరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని వారు కోరారు.



# తొర్రూర్ పట్టణానికి చేరుకున్న సి. ఏం. కప్ టార్చ్

## స్వాగతం పలికిన చైర్మన్ రామచంద్రయ్య

వాయిస్ టుడే తొర్రూర్ అక్టోబర్ 16: తెలంగాణ రాష్ట్రం లో నవంబర్ లో జరుగుతున్నటువంటి సీఎం కప్ టోర్నమెంట్ లో భాగంగా సీఎం కప్ టార్చ్ 33 జిల్లాలు ర్యాలీగా తిరుగుతున్న సందర్భంలో ఈరోజు మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ రెవిన్యూ డివిజన్ కు రావడం జరిగింది ఈ టార్చ్ ర్యాలీ అంబేద్కర్ స్టాచ్యూ నుంచి ప్రారంభం అయినది. ఈ టార్చి ర్యాలీలో తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి గారు సాట్ అధ్యక్షులు కృష్ణారెడ్డి ఎస్ జి ఎఫ్ తొర్రూర్ జోనల్ సెక్రెటరీ వాసిరెడ్డి ప్రవీణ్ రెడ్డి అదేవిధంగా వ్యాయామ ఉపాధ్యాయులు నాగిరెడ్డి ,గీత, ప్రభాకర్ ,రాజు, మల్లయ్య, శ్రీనివాస్, సునీత, నర్మద, ఇండియన్ స్పోర్ట్స్ భాస్కర్, శివ మొదలగు వారు ఈ ర్యాలీలో పాల్గొనడం జరిగింది.



# 30 మంది వృద్ధులకు హైదరాబాదులో క్యాట రాక్ట్ ఆపరేషన్

వాయిస్ టుడే తొర్రూర్ అక్టోబర్ 16: లైన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ వారి ఆధ్వర్యంలో ఆ సంస్థ అధ్యక్షులు లయన్ చిదిరాల నవీన్ కుమార్ అధ్యక్షతన అమ్మాపురం, తొర్రూర్ లో కంటి సమస్యతో బాధపడుతున్న గుర్తించి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు చిదిరాల నవీన్ కుమార్ మాట్లాడుతూ ఈ పరీక్షల్లో 30 మంది వృద్ధులకు కాటరాక్ట్ ఆపరేషన్ అవసరం ఉండడంతో వారికి లయన్స్ క్లబ్ ఆప్ తోర్రూర్ వారి సహకారంతో ఉచిత ప్రయాణం, భోజన వసతితో హైదరాబాదులోని శంకర హాస్పిటల్ కు క్యాటరాక్ట్ ఆపరేషన్ చేయించుటకు తీసుకెళ్లడం జరిగిందని బుధవారం వారు మహానగరంలో న్యూస్ ప్రతినిధికి తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్సి డాక్టర్ ఆరుట్ల వేణుగోపాల్, చైర్మన్ ఫర్ హెల్త్ క్యాంప్స్ ఐ క్యాంప్ చైర్మన్ లయన్ కోటయ్య, ప్రధాన కార్యదర్శి లయన్ రమేష్, కోశాధికారి లయన్ శంకర్, జలీల్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిల్లులు రావడం లేదని కన్నీటి పర్యంతమైన మాజీ సర్పంచ్



వాయిస్ టుడే తొర్రూర్ అక్టోబర్ 16 : మండల పరిధిలోని గుడిబండ తండా కు చెందిన మాజీ సర్పంచ్ లకావత్ శోభన యాకూబ్ అభివృద్ధి పనుల బిల్లులు రావడం లేదని కన్నీటి పర్యంతమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదేళ్లుగా సర్పంచ్ గా కొనసాగానని నూతన పంచాయతీగా ఏర్పడిన నాటి నుండి తండాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం నుంచి నిధులు విడుదలైన కాకపోయినా 24 లక్షల రూపాయలు అప్పులు తెచ్చి ప్రగతి ప్రస్థానం కొనసాగించానని పలు అభివృద్ధి పనులను పూర్తి చేశానని వారు తెలిపారు. పదవి కాలం ముగిసి ఏడాదికాలంగా బిల్లుల కొరకు ఎదురుచూస్తున్న నిరాశే మిగిలిందని గత, ప్రస్తుత ప్రభుత్వానికి పలుమార్లు విన్నవించిన బిల్లులు రావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా పనులకు సంబంధించిన ఎంబీలు పూర్తయిన, బిల్లులు విడుదల కాకపోవడంతో పేద కుటుంబానికి చెందిన నేను అప్పుల బాధను తట్టుకోలేక పెరుగుతున్న మిత్తిని తలుచుకొని ఏమి చేయాలో పాలు పోని స్థితిలో ఉన్నానని వారు అన్నారు. ఇప్పటికైనా ప్రస్తుత ప్రభుత్వం స్పందించి అభివృద్ధి పనుల బిల్లులు విడుదల చేసి నన్ను ఆదుకోవాలని వారు కోరారు.



## దళితులను కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేస్తుంది: డాక్టర్ రామకృష్ణ

**గత ప్రభుత్వంలో దళిత ఉద్యమకారులకు అందని పథకాలు**

**అడుగడుగున అవమానాలు ఎదుర్కొంటున్న దళిత మహిళలు**

వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న దళితులను కాంగ్రెస్ పార్టీ అన్నివిధాల ఆదుకొని అభివృద్ధి చేస్తుందని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ అధ్యక్షులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ తెలిపారు. గురువారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మరియు నాయకులు కలిసి ఆర్టిఏ ఆక్ట్ కింద ఎస్సీ ఎస్టీ కేసుల వివరాలు ఇవ్వాలని కోరారు. అనంతరం డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో తెలంగాణ ఉద్యమంలో దళితులు ఎక్కువగా పాల్గొని ప్రాణాలు కోల్పోయి కేసులపాలై, వికలాంగులై అన్ని రకాలుగా ఉద్యోగాలు రాక వెనుకబాటుకు గురయ్యారు అని, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ గా నేను చాలాసార్లు గడిచిన ప్రభుత్వంలో విన్నవించుకోవడం జరిగింది కానీ ఏ ఒక్క సంక్షేమ పథకం దళిత ఉద్యమకారులకు అందలేదని రామకృష్ణ మండిపడ్డారు. జిల్లాలో దళిత సామాజిక వర్గం ఎక్కువగా ఉంది కానీ గత ప్రభుత్వంలో దళితులు అన్ని రకాలుగా వెనుక వెనుకబాటుకు గురయ్యారని, వారిని రకరకాల ఇబ్బందులు పెట్టి శారీరకంగా మానసికంగా భూముల విషయంలో దళిత మహిళల విషయంలో అడుగడుగునా అన్యాయానికి గురయ్యారు అని పేర్కొన్నారు. అన్యాయానికి గురైన వారు ప్రశ్నిస్తే వారిపైన అక్రమ కేసులు బనాయించారని, ఎస్సీ ఎస్టీలు కమిషనరేట్ పరిధిలో ఎన్ని కేసులు పెట్టారు ఎన్ని కేసులు నమోదయ్యాయి, వాటి ప్రస్తుత పరిస్థితి ఏ విధంగా ఉంది, వారిని ఏ విధంగా ఆదుకోవాలనే దిశగా రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం ఆదేశానుసారం వివరాలు కోరడం జరిగిందని రామకృష్ణ తెలిపారు. వాటి ఆధారంగా ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడం జరుగుతుందని.. వారందరినీ తప్పకుండా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆదుకుంటుందని డాక్టర్ రామకృష్ణ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ ఆరూరి సాంబయ్య, భీమదేవరపల్లి మండల అధ్యక్షులు కిరణ్, కాజీపేట మండల అధ్యక్షులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## మత్తుపదార్థాలు - అనర్థాలు

### - మత్తుకు బానిస కావద్దు

**విద్యార్థులకు అవగాహన సైదాపూర్ ఎస్సై తిరుపతి**

సైదాపూర్ (వాయిస్ టుడే): మత్తు మైకంలో ఏమ్ చేస్తారో తెలియదు, సమాజంలో మత్తు ప్రభావం తీవ్రంగా ఉంటుందని సైదాపూర్ ఎస్సై తిరుపతి హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలోని వెన్కేపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విలువైన సమయాన్ని మత్తు మైకంలో బానిసలు కావద్దన్నారు. అత్యంత ముఖ్యమైన మత్తు బానిసత్వానికి దూరంగా ఉండాలనీ చాలా చోట్ల విద్యా దశలోనే పాఠశాలలు, కళాశాలల్లో ఇటీవల గంజాయి అలవాట్లు పడుతున్నారని మత్తుకు బానిసగా మారితే అలవాటును మార్చుకోలేరనీ వివరించారు. అందుకే బానిస కాకూడదనీ ఉన్నత భవిష్యత్తు నాశనానికి కొనితెచ్చుకోవద్దనీ. ఉన్నత చదువులు, ఉన్నత భవిష్యత్తు పతనానికి మత్తు కారణమౌతుందని ఆరోగ్యంగా బలహీన పడుతూ జీవిత కాలం తగ్గుతుందన్నారు. మత్తుకు బానిసలైన మిత్రులు తమతోటి మిత్రులను కూడా బానిసలను చేస్తు మత్తు మైకంలో అరాచకాలు చేయడం కారణంగా కేసులు తప్పవన్నారు. తద్వారా ఉన్నతి స్థితికి అవరోధాలు ఏర్పడతాయని మంచి విద్యార్థి దశను మత్తుకు బానిసల కానివ్వకండి. తల్లిదండ్రులు కష్టపడుతున్నారు. వారి కలలు నెరవేర్చడం పిల్లల బాధ్యత అని గుర్తించాలన్నారు. ఉన్నత లక్ష్యం ఎంచుకుని లక్ష్యసాధనలో ముందుకు వెళ్ళలి. విజయం జీవితాన్ని కోరుకోవాలి అవలక్షనాలకు దూరంగా ఉండండి. చదువు పైన శ్రద్ధ పెట్టండి. చెడు వ్యసనాలు, దురలవాట్లకు దూరంగా ఉండండనీ ఆయన హితబోధ చేశారు. విద్యార్థి దశలోనే నేరాలు, చేయడం బాల్యంలోనే వాహనాలు నడపడం, ప్రేమ ముసుగులో బాలికలను ఏడిపించడం, అసభ్యంగా ప్రవర్తించడం నేరమని కేసులు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు నర్మెట రగురాములు, పాఠశాల ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బొడ్రాయి ప్రతిష్టకు 20,000/- అందజేసిన పొంగులేటి

ముదిగొండ మండలం అక్టోబర్ 16 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని కట్టకూరు గ్రామంలో గ్రామ ప్రజలు బొడ్రాయి ప్రతిష్ఠ నిమిత్తం మాజీ సర్పంచ్ కొమ్ము ఉపేందర్ ఆధ్వర్యంలో బుధవారం పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో కలవడంతో బొడ్రాయి ప్రతిష్ఠ నిమిత్తం రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇరవై వేల రూపాయలను ఆర్థిక సాయం గా అందజేశారు.. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ అడగగానే మీకు నేనున్నా అంటూ ఏ సాయం కోరినా తక్షణమే ప్రజలకు అందుబాటులో ఉంటూ సాయం చేసే వ్యక్తి శ్రీనన్న అని అన్నారు..ఈ కార్యక్రమంలో తోట ప్రవీణ్, జిల్లా శ్రీను, కొత్తపల్లి ఉపేందర్,నాగరాజు,తోట ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# గత మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్‌లను వెంటనే విడుదల చేయాలి

**ఏ.ఐ.ఎస్.ఎఫ్. , ఏ.ఐ.ఎస్.బి ,**

**పి. డి.ఎస్.యు సంఘాల నేతల డిమాండ్.**



వరంగల్ ( వాయిస్ టుడే ) అక్టోబర్ 16: గత మూడేళ్లుగా పెండింగ్ లో ఉన్న పీజీ రియంబర్స్మెంట్ స్కాలర్ షిప్ లను తక్షణమే విడుదల చేయాలని,విడుదల చేయకపోవడంతో ప్రైవేట్ డిగ్రీ పేజీ కళాశాలలు ఈ నెల 14 నుండి రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ కళాశాలలో నిర్వదిక బందును పిలుపునివ్వడం జరిగింది, దీనివల్ల విద్యార్థుల తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉందని తక్షణమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించి రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు 6000 పైచిలుకు పెండింగ్ లో ఉన్న రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయాలని AISF AISB PDSU విద్యార్థి సంఘాల బాధ్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నాడు తమ్మెర భవన్ లో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశంలో AISF జిల్లా కార్యదర్శి ల్యధల్ల శరత్ AISB జిల్లా. కో కన్వీనర్ పెండ్యాల సతీష్ PDSU జిల్లా కార్యదర్శి MD మిషన్ సుల్తానాలు మాట్లాడుతూ నాన్ ప్రొఫెషనల్ 2000 కోట్లు ప్రొఫెషనల్ 4000 కోట్లు గాను పెండింగ్ ఉపకార వేతనాలు బకాయిలు ఉండడంతో ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు నిరవధిక బంద్ నిర్వహిస్తున్నాయన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ వి విడుదల చేయకపోవడంతో ఈ నిరవధిక బంధు నిర్వహిస్తున్నట్లు ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు చెబుతున్నాయని, గత ప్రభుత్వాలు మాదిరిగానే రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్య రంగాన్ని పూర్తిస్థాయిలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వారు విమర్శించారు. గత మూడు ఏళ్లుగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు అంతేకాకుండా ప్రైవేట్ కళాశాల అసోసియేషన్ ఇచ్చిన నిరవధిక బందు వల్ల పేద మధ్య తరగతి విద్యార్థులు సెమిస్టర్లు నష్టపోయే ప్రమాదం ఉందని కావున తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేట్ డిగ్రీ కళాశాలల అసోసియేషన్ తొ చర్చలు జరిపి బందు ను తక్షణమే విరమించి పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ , రియంబర్స్మెంట్ ను తక్షణమే విడుదల చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు

## ఏరియాలోని సహపంక్తి భోజనాలు నిర్వహించిన కొత్తగూడెం సింగరేణి యాజమాన్యం



(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 16) కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం షాలేం రాజు బుధవారం న కొత్తగూడెం ఏరియా లోని జనరల్ మేనేజర్ కార్యాలయములోని ఉన్న అమ్మవారి ఆలయంలో దసరా నవరాత్రులు పురస్కరించుకోని నిర్వహిస్తున్న మహా అన్నదానం కార్యక్రమమును ప్రారంబించడం జరిగింది. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ.. కొత్తగూడెం ఏరియా సింగరేణి ప్రాంతాలన్నిటిలోకి మత సామరస్యానికి ప్రతీక అని, ఒకరిని ఒకరు గౌరవిస్తూ అన్నీ మతాల వారు అన్ని పండుగలను కలిసి జరుపుకునే సంప్రదాయం చాలా గొప్పదని అన్నారు. దసరా సందర్భంగా దేవీ నవరాత్రులను ముగించుకొని కొత్తగూడెం ఏరియాలోని ప్రతీ గని / డిపార్ట్మెంట్ లలో సహపంక్తి భోజనాలను ఏర్పాటు చేసుకొని అందరినీ ఆహ్వానించి మనమంతా ఒక్కటే అని ఐక్యతను చాటడమే ఈ మహా అన్నదానం భోజనాల ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. అనంతరం దసరా ఉత్సవాల సందర్భంగా నిర్వహించినటువంటి సహపంక్తి భోజనాలకు హాజరై కార్మికులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం తో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ వి.మల్లికార్జునరావు, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం ప్రెసిడెంట్ ఎం.వి నరసింహారావు, జిఎం (ఈ & ఎం) అండర్ గ్రౌండ్ మైన్స్ వై. రఘురామి రెడ్డి, జిఎం (ఐటి) జి. రామ్ కుమార్ రావు, జిఎం (ఈ & ఎం) సిహెచ్ పిఎస్ ఎం. తిరుమల రావు, ఎస్ఓ టు జిఎం జి.వి. కోటి రెడ్డి, ఏజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, ఏజిఎం (ఫైనాన్స్) కే.హన సుమలత, ఏరియా ఇంజనీర్ కే.సూర్యనారాయణ రాజు, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవ రావు, డిజిఎం(ఐఈడి) ఎన్. యోహన్, ఏజెంట్ పివికే.5ఇంక్లైన్ బి.రవీందర్, పిఓ జికేఓసి రమేష్, ఏరియా సేఫ్టీ అధికారి ఎం.వెంకటేశ్వరరావు, ఎస్.ఓ.ఎమ్ ఎన్విరాన్మెంట్, టి.సత్యనారాయణ, కొత్తగూడెం ఏరియా లోని అధికారులు యూనియన్ ప్రతినిధులు, పాత్రికేయ మిత్రులు సూపర్వైసర్, ఉద్యోగులు కాంట్రాక్ట్ ఉద్యోగులు కొత్తగూడెం పరిసర ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రతన్ టాటా చేసిన సేవలు గుర్తించి భారతరత్న ఇవ్వాలి

**బిఆర్ఎస్ ఆశవాహ ఎమ్మెల్సీ అభ్యర్థి పిడిశెట్టి రాజు...**



వాయిస్ టుడే ప్రతినిధి (హుస్నాబాద్ / కోహెడ )అక్టోబర్ 16:మానవతావాది, ప్రముఖ పారిశ్రామిక వేత్త రతన్ టాటా భారతదేశం 2019- 20 సంవత్సరంలో కరోనాతో పోరాడుతుంటే వందల కోట్ల సహాయం చెయ్యడమే కాకుండా ఒక వేళా నా దేశం ఏదైనా కష్టాలల్లో ఉంటే 1500కోట్లు కాదు నా ఆస్తి మొత్తం నా దేశం కోసం ఇస్తా అన్న రతన్ టాటా గొప్ప మానవత్వం చాటుకున్నారని కరీంనగర్ - ఆదిలాబాద్ - నిజామాబాద్ - మెదక్ నియోజకవర్గ పట్టభద్రుల భారత రాష్ట్ర సమితి పార్టీ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఆశవాహ అభ్యర్థి పిడిశెట్టి రాజు ఈ రోజు శాఖ కోహెడ గ్రంధాలయంలో రతన్ టాటా సంతాప సభ లో మాట్లాడుతూ రతన్ టాటా సేవలు దేశం గుర్తించి భారత అత్యున్నత పురస్కారం భారతరత్న ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అదేవిదంగా వారు పారిశ్రామిక రంగానికి కాకుండా యావత్ భారత దేశానికి తీరని లోటు అని అన్నారు. వ్యాపార రంగంలో నిబద్ధతకు, విలువలకు కట్టుబడిన గొప్ప వ్యక్తిగా ధాత్రుత్వానికి ప్రతీక అని తెలిపారు. గతంలో రతన్ టాటా సేవలకు గాను పద్మవిభూషణ్ సహా అనేక గౌరవ పురాష్కరాలు అందుకున్నారు. ఇంతటి గొప్ప వ్యక్తికీ భారతరత్న ఇవ్వడం అసలైన ఘన నివాళి అని పిడిశెట్టి రాజు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో గ్రంధాలయ పాలకులు చిట్యాల బాలరాజు, సామాజిక కార్యకర్త రంజిత్, కుమార్, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## 19న దిశా కమిటీ సమావేశం

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 16) ఈనెల 19వ తేదీన మధ్యాహ్నం మూడు గంటలకు ఐ డి ఓ సి కార్యాలయం లో దిశా కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశానికి కో చైర్మన్ పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామ రెడ్డి , జిల్లాకు చెందిన పార్లమెంటు సభ్యులు, జడ్పీ చైర్మన్, శాసనమండలి, శాసనసభ్యులు, దిశా కమిటీ సభ్యులు అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొననున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ యొక్క సమావేశంలో అన్ని శాఖల అధికారులు తమ శాఖలలో చేపడుతున్న పనుల పై నివేదికలతో సమావేశానికి హాజరు కావాలని అధికారులను ఆదేశించారు.

## నేడు సిద్దిపేటజిల్లా గ్రంధాలయం చైర్మన్‌గా కేడం లింగమూర్తి ప్రమాణ స్వీకారం



వాయిస్ టుడే ప్రతినిధి(హుస్నాబాద్ నియోజకవర్గం)అక్టోబర్ 16:నేడు మధ్యాహ్నం 3 గంటలకు సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా హుస్నాబాద్ మాజీ సర్పంచ్ పిసిసి సభ్యులు కేడం లింగ మూర్తి పదవి బాధ్యతలు చేపట్టనున్నారు ఈ కార్యక్రమానికి హాజరు కానున్న మంత్రి పొన్నం ప్రభాకర్, కావున హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రమాణ స్వీకార కార్యక్రమం లో పాల్గొనగలరని ఒక ప్రకటన లో తెలియజేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి : ఐద్వా



ముదిగొండ మండలం అక్టోబర్ 16 వాయిస్ టుడే ా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాల కు వ్యతిరేకంగా ఐద్వా ధర్నా ముదిగొండ సెంటర్ లో ఐద్వా ఆధ్వర్యంలో నెలకు 2,500/- ఇవ్వాలని వంట గ్యాస్ 500/- ఇవ్వాలని ఫ్లకార్డ్స్ తో ధర్నా ఈ కార్యక్రమం కి రాష్ట్ర నాయకులు బుగ్గవీటి సరళ, జిల్లా కార్యదర్శి బండి పద్మ, మాచర్ల భారతి పాల్గొని మాట్లాడుతూ మాయ మాటలు చెప్పి అధికారం లో కి వచ్చిన ప్రభుత్వాలు ప్రతి మహిళకు ఇల్లు లేని వారికి ఇల్లు ఇస్తామని చెప్పి మర్చిపోయారు.అలాగే ప్రతి మహిళకు నెలకు రెండు వేల ఐదు వందల రూపాయలు ఇస్తామని చెప్పి రాష్ట్రము లో కాంగ్రెస్ అధికారం లో కి వచ్చి సంవత్సరం అయినా ఇవ్వడం లేదని వెంటనే ఇవ్వాలని లేనిపక్షం లో మహిళలు అందరూ ఈ ప్రభుత్వం కి వ్యతిరేకంగా పోరడుతామని అన్నారు.. ఈ కార్యక్రమం లో మండల కార్యదర్శి కోలేటి అరుణ అధ్యక్షులు మందరపు పద్మ, నాయకులు పయ్యావుల ప్రభావతి, ఈ.రాని,కే రోజా పీ.శాంతమ్మ సీ.హెచ్ లలిత, కే రేణుక, జీ పుల్లమ్మ పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: మోటకొండూరు పట్టణ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల సభ్యత్వ నమోదు ఇంచార్జ్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ జిల్లా జనరల్ సెక్రెటరీ ఉట్కూరు అశోక్ గౌడ్ పాల్గొనడం జరిగింది. వారు మాట్లాడుతూ జిల్లాలో మోటకొండూరు మండలం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మొదటి స్థానంలో ఉండాలని ఆ విధంగా అందరూ సభ్యత్వ నమోదును చేయిస్తారని నిర్దేశించారు. సభ్యత్వ నమోదు ద్వారా రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు వస్తాయని అందుకు తగ్గట్టుగా ప్రతి కార్యకర్త పనిచేయాలని దిషా నిర్దేశం చేశారు. ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షులు తండ కృష్ణ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు చిర్ర రవీందర్, సీనియర్ నాయకులు పీసరి తిరుమలరెడ్డి, మండల సభ్యత్వ నమోదు ప్రముఖ మల్ల అశోక్, మండల ప్రధాన కార్యదర్శి ఆలేటి నాగరాజు, మండల యువమోర్చా అధ్యక్షులు భూమండ్ల సతీష్, మండల సోషల్ మీడియా కన్వీనర్ శనిగారం ప్రదీప్, భూత్ అధ్యక్షులు రేగు ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.



# కేశ్లాపూర్‌లో విగ్రహావిష్కరణ చేసిన సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావు

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి అక్టోబర్ 16 2024: (వాయిస్ టుడే) : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలన సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావు అన్నారు. బుధవారం భీమినీ మండల కేస్లాపూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రావిష్కరణ చేశారు. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో విగ్రహాన్ని ఏర్పాటు చేసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. బౌద్ధ ధర్మ ఆచారం ప్రకారం పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావు మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించారని దాని వల్లనే అందరికీ హక్కులు కల్పించ బడ్డాయని అన్నారు. ఆయన ఆశయ సాధనకు బిజెపి కృషి చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి, మాజీ జడ్పిటిసి గంగమ్మ, మాజీ ఎంపిపి రాజేశ్వరి, బ్రహ్మయ్య, లక్ష్మణ్, యువ నాయకులు దుర్గం సందీప్, జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కేశవ్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గోవర్ధన్, అజ్మీరా శ్రీనివాస్, మేక తిరుపతి, సల్లూరి శంకరయ్య, గ్రామస్తులు, మహిళలు, యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## సొమ్ము పోగొట్టుకున్న బాధితుడికి వారంలో సొమ్ము అందజేత

### తూర్పుగోదావరి జిల్లా సైబర్ సెల్ రికార్డు..

### సైబర్ సెల్ టీమ్ ను అభినందించిన జిల్లా ఎస్పీ..




రాజమండ్రి, అక్టోబర్ 16 (వాయిస్ టుడే ప్రతినిధి) తూర్పుగోదావరి జిల్లా లో ఒక బాధితుడి వద్ద నుంచి సైబర్ నేరగాళ్లు దొంగిలించిన సొమ్ము సైబర్ క్రైమ్ కు ఫిర్యాదు చేసిన బాధితుడికి వారం రోజుల్లో సొమ్ము తిరిగి ఇప్పించిన ఘనత జిల్లా సైబర్ సెల్ కు దక్కింది. వివరాల్లోకి వెళితే రాజమహేంద్రవరం, మల్లికార్జున నగరకు చెందిన శ్రీకాంత్ అనే వ్యక్తి ఈనెల 5వ తేదీన గూగుల్లో యాక్సిస్ క్రెడిట్ కార్డ్ ఎం పిన్ మర్చిపోవడంతో కస్టమర్ కేర్ నంబరు సెర్చ్ చేశారు. వారికి ఒరిజినల్ కస్టమర్ కేర్ సర్వీస్కు బదులుగా ఫేక్ కస్టమర్ కేర్ నంబరు అందులో కనెక్ట్ అయ్యింది. ఫేక్ కస్టమర్ కేర్ అయిన సైబర్ క్రైమ్ ఫ్రాడ్ స్టార్ శ్రీకాంత్ తో మాట్లాడుతూ ఫేక్ యాప్ ఒకటి క్రియేట్ చేశాడు. తర్వాత శ్రీకాంత్ తో మాట్లాడుతూ కన్ఫర్మేషన్ కి ఓటీపీ చెప్పమన్నారు. శ్రీకాంత్ ఓటిపి చెప్పడం జరిగింది. దీంతో శ్రీకాంత్ క్రెడిట్ కార్డు లోని 55999రూపాయలు కట్ అయ్యాయి. దీంతో శ్రీకాంత్ వెంటనే స్పందించి సొమ్ము కట్ అయిన విషయం ప్రశ్నించగా , ఫ్రాడ్ స్టార్ ఫోన్ కట్ అయ్యింది. తాను మోసపోయిన విషయం గ్రహించిన శ్రీకాంత్ వెంటనే కస్టమర్ కేర్ కి కాల్ చేసినప్పటికీ ఫలితం దక్కలేదు. రాజమహేంద్రవరం సైబర్ సెల్ వారు ఇచ్చిన అవేర్నెస్ ప్రకారం 1930 కు కాల్ చేశారు. కానీ కనెక్ట్ అవ్వలేదు.వెంటనే రాజమహేంద్రవరం సైబర్ సెల్ ను ఆశ్రయించారు. వెంటనే స్పందించిన సైబర్ సెల్ స్టాఫ్ వారం రోజులు తిరక్క ముందే మొత్తం డబ్బును బాధితులైన శ్రీకాంత్ కు ఆన్లైన్ కంప్లైంట్ ద్వారా ఇప్పించారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచి, బాధితుడి సొమ్ము రికవరీ చేసి అందజేసిన సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ జి ఉమామహేశ్వరరావు, సబ్ ఇన్స్పెక్టర్ ఎం అయ్యప్ప రెడ్డి, సైబర్ సెల్ స్టాఫ్ వై ఎస్ వి సురేష్, పి దుర్గా ప్రసాద్, ఏ అరవింద్ ను జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సైబర్ క్రైమ్ బారిన వారు వెంటనే 1930 కి గాని లేదా cybercrime.gov.inకు అప్లోడ్ చేయాలని సూచించారు. జిల్లా లోని ప్రజలు సైబర్ క్రైమ్ మోసాలు పట్ల జాగ్రత్త వహించాలని ఎస్పీ సందర్భంగా పేర్కొన్నారు.



## రైతు సంక్షేమ ప్రభుత్వం... కాంగ్రెస్ సర్కార్

### ఇచ్చిన హామీ మేరకు వరికి 500 బోనస్...

### మక్తల్, మాగనూరు, క్రిష్ణలో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్ అక్టోబర్ 16 వాయిస్ టుడే ప్రతినిధి: సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ సర్కార్ రైతు పక్షపాత ప్రభుత్వమని... రైతుల సంక్షేమం కోసం తాము ఆరునిషాలు కృషి చేస్తామని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం మక్తల్ ,మాగనూరు, క్రిష్ణ మండలం హిందుపూర్ లో వరి కొనుగోలు కేంద్రాలను పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... వరంగల్ రైతు డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ మేరకు... వరి ధాన్యం కొనుగోలు కోసం ప్రభుత్వం రైతులకు బోనస్ 500 రూపాయలను అందజేస్తుందని తెలిపారు. వరి కొనుగోలు కేంద్రాల నుంచి పూర్తిస్థాయిలో ధాన్యాన్ని ప్రభుత్వం సేకరిస్తుందని, అధికారులు ఎలాంటి తప్పిదాలు లేకుండా రైతులకు సరిపడా గన్నీ బ్యాగులను అందుబాటులో ఉంచి ధాన్యం సేకరించి త్వరగా నగదు వారి అకౌంట్లో జమ చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. వరి ఏ గ్రేడ్ రకం క్వింటాలుకు రూ.2320, బి గ్రేడ్ కు రూ.2300 కాగా... బోనస్ 500 కలుపుకొని వరి ఏ గ్రేడ్ రకానికి క్వింటాల్ కు రూ. 2,820, బి గ్రేడ్ రకానికి రూ. 2800 ధర నిర్ణయించినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో డిఎస్ఓ సుదర్శన్, డీఎం దేవదాస్, అధికారులు రాంగోపాల్, షాకీర్ పాషా, పిఎసిఎస్ ఉపాధ్యక్షులు శేఖర్ రెడ్డి , డైరెక్టర్లు వి. నర్సింలు, చిన్నారెడ్డి ,వెంకటప్ప, నాయకులు లక్ష్మారెడ్డి, కట్టా సురేష్ గుప్తా, గణేష్ కుమార్, ఆనంద్ గౌడ్, గడ్డంపల్లి హనుమంతు, బోయ రవికుమార్, ఫయాజ్, చెన్నయ్య గౌడ్, నగేశ్, సెక్రటరీ రాములు, అనంత్ కుమార్, ఇతర నేతలు పాల్గొన్నారు.



## సంక్షేమం, అభివృద్ధి రెండింటిని సమానంగా చూస్తాం

### కూటమి ప్రభుత్వంతోనే ప్రజలకు న్యాయం

### ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

### సి.సి రోడ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఎం పి అంబికా లక్ష్మీనారాయణ

అనంతపురం, అక్టోబర్ 16 వాయిస్ టుడే: శింగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండలం,యం.కొత్తపల్లి గ్రామంలో "పల్లె పండుగ" కార్యక్రమంలో భాగంగా ఎన్ , ఆర్ జి ఈ ఎస్ కింద 49.50 లక్షల రూపాయల ఖర్చుతో సి.సి రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ భూమి పూజ చేశారు. అనంతరం శిలాఫలకాన్ని ఎమ్మెల్యే, ఎంపీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి రెండు కూటమి ప్రభుత్వం సమానంగా చూడడం జరుగుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యం అని పేర్కొన్నారు. 2014 నుంచి 2019 వరకు తెలుగుదేశం ప్రభుత్వంలో రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఎన్నో కంపెనీలు తీసుకొచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. రోడ్లను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో గార్లదిన్నె మండలం కొత్తపల్లి గ్రామానికి ఎన్ ఆర్ జి ఈ ఎస్ పథకం కింద 49. 50 లక్షలు నిధులు కేటాయించడం జరిగిందన్నారు. గ్రామాలను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో పంచాయతీరాజ్ శాఖ నుంచి ప్రభుత్వం రాష్ట్రంలోని సీసీ రోడ్ల నిర్మాణానికి వేలకోట్లు నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో గ్రామాల్లో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక చొరవతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించడం జరిగింది అన్నారు. చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు చెప్పిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడం జరుగుతోందన్నారు. రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర ప్రదేశ్ గా మార్చడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయం అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## స్వామివారి బంగారు తాపడం కోసం 2,00,116/- విరాళంగా ఇచ్చిన రామకృష్ణా రెడ్డి లింగారెడ్డి

వాయిస్ టుడే /యాదగిరిగుట్ట : రామకృష్ణా రెడ్డి లింగారెడ్డి వారు శ్రీ స్వామి వారి దివ్య విమాన గొపురమునకు బంగారు తాపడం నిమిత్తము రూ.2,00,116/- విరాళము చెక్కును ఆలయ ఈఓ భాస్కర్ రావు అందజేశారు.



## ఉచిత కంటి వైద్యశిబిరం

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట మున్సిపల్ కార్యాలయంలో అగర్వాల్ ఐ క్లినిక్ భువనగిరి వారిచే ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని బుధవారం యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్ పర్సన్ సుధ హేమెంధర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట పురపాలక సంఘంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు, సిబ్బందికి ఉచితంగా కంటిపరీక్షలు చేశారు.

## కలామ్ మీకు మా సలాం..

### సతీష్ కుమార్ ప్రజా సైన్స్ వేదిక..



నెల్లూరు, అక్టోబర్ 16 (వాయిస్ టుడే ప్రతినిధి): మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా మరియు మాజీ భారత దేశ అధ్యక్షుడు అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ప్రజా సైన్స్ వేదిక నెల్లూరు పట్టణ అధ్యక్షుడు సతీష్ కుమార్ ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఆయన తన ఆర్ ఎస్ ఆర్ నగర పాలక ఉన్నత పాఠశాల విద్యార్థులకు వర్షాల కారణంగా సెలవు కారణంగా వాట్స్ ఆప్ ద్వారా ఆయన గురించి వివరించారు. డాక్టర్ ఏ పి జే అబ్దుల్ కలాం ప్రపంచం మొత్తం ప్రసిద్ధి చెందిన పేరు. అతను 21వ శతాబ్దపు గొప్ప శాస్త్రవేత్తలలో ఒకరు అని పేర్కొన్నారు. అతను భారతదేశానికి 11వ రాష్ట్రపతి అయ్యాడు మరియు తన దేశానికి సేవ చేశాడు. శాస్త్రవేత్తగా మరియు రాష్ట్రపతిగా ఆయన చేసిన కృషి పోల్చలేనిది కాబట్టి అతను దేశంలోనే అత్యంత విలువైన వ్యక్తి అని కొనియాడారు. అంతే కాకుండా ఇస్రో (ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్)కి ఆయన చేసిన సేవ విశేషమైనది. అతను సమాజానికి దోహదపడే అనేక ప్రాజెక్టులకు నాయకత్వం వహించారు అని వివరించారు. ఏపీజే అబ్దుల్ కలాం తమిళనాడులో జన్మించారు. ఆ సమయంలో అతని కుటుంబం ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉండడంతో చిన్నప్పటి నుంచి కుటుంబాన్ని ఆర్థికంగా పోషించడం ప్రారంభించాడు. కానీ అతను ఎప్పుడూ చదువును వదులుకోలేదు. కుటుంబ పోషణతో పాటు చదువును కొనసాగించి గ్రాడ్యుయేషన్ పూర్తి చేశాడు అని వివరించారు. బాలిస్టిక్ క్షిపణి సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడంలో ఆయన చేసిన కృషికి మిస్సైల్ మెన్ ఆఫ్ ఇండియా గా పేరు పొందారు. 1992 నుండి 99 వరకు కలాం ప్రధానమంత్రి కి ప్రధాన శాస్త్రీయ సలహాదారుగా మరియు డి ఆర్ డి ఓ కార్యదర్శిగా ఉన్నారు. ప్రోక్రాన్ II పరీక్షల సమయంలో కలాం చీఫ్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ గా ఉన్నారు అని తెలిపారు. అతను 2017 లో షిల్లాంగ్లో అకస్మాత్తుగా గుండెపోటుతో విద్యార్థులకు ఉపన్యాసం ఇస్తున్న సమయంలో మరణించాడు. అతను అత్యుత్తమ శాస్త్రవేత్త మరియు మార్గదర్శక ఇంజనీరు అతను తన జీవితమంతా దేశం కోసం సేవ చేశాడు,మరియు సేవ చేస్తూనే మరణించాడు. భారతదేశాన్ని గొప్ప దేశంగా మార్చాలని దృక్పథం అతనికి ఉంది అలాగే యువత దేశం యొక్క నిజమైన ఆస్తులు అందుకే మనం వారిని ప్రేరేపించాలి అనే వారు. అంతటి మహోన్నత వ్యక్తి ఆదర్శంగా విద్యార్థులు తీసుకొని అతని బాటలో నడవాలి అని విద్యార్థులపై అతనికి ఉన్న అభిమానానికి గుర్తుగా అతని జన్మదినాన్ని ప్రపంచ విద్యార్థి దినోత్సవం గా జరుపుకుంటారు అని సతీష్ కుమార్ తెలిపారు.

## ఆన్లైన్-ఆఫ్ లైన్ కోసం ప్రత్యేకంగా సిబ్బందిని నియమించాలి

### జిల్లా కలెక్టర్ ప్రశాంతి



రాజమహేంద్రవరం, అక్టోబర్ 16 (వాయిస్ టుడే ప్రతినిధి) ఇసుక ను వినియోగదారులకి ఆఫ్ లైన్ నేటి నుంచి ప్రారంభం చెయ్యడం జరిగిందని ఆమేరకు అత్యంత ప్రాధాన్యత కలిగి విధులను నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు.బుధవారం జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు తో కలిసి క్షేత్ర స్థాయి అధికారులు, సిబ్బందితో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ఆన్లైన్, ఆఫ్ లైన్ కోసం ప్రత్యేకంగా సిబ్బందిని నియమించి, ఎటువంటి ఆటంకం కలగకుండా ఇసుక సరఫరా విధానం అత్యంత పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ప్రతి పాయింట్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చెయ్యాలన్నారు. రీచ్ ల వద్ద విధులను నిర్వహించే వారికి గుర్తింపు కార్డు జారీ చేసినట్లు, వారినే అనుమతించ వలసి ఉంటుందన్నారు. ఇప్పటికే ఆన్లైన్ కోసం సిబ్బందికి శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. అదే విధంగా ఆఫ్ లైన్ లో విధులకు హాజరైయ్యే సిబ్బందికి శిక్షణ కార్యక్రమం చేపట్టాలని పేర్కొన్నారు.రీచ్ వైస్ పోయింట్ పర్సన్ శిక్షణా విషయం లో మార్గదర్శకాలు పై అవగాహన కల్పించినట్లు చెప్పారు. ఇసుక రవాణా సదుపాయం కోసం ప్రభుత్వపరంగా ఎంప్యానల్ అయన, అదే విధంగా వినియోగదారుని ఇచ్చికాన్ని అనుసరించి స్వంతంగా వాహనం ఏర్పాటు చేసుకునే సౌలభ్యం ఉందన్నారు. ట్రాన్స్పోర్ట్ కోసం బుక్ చేసుకున్న ఫోన్ నెంబర్ కి ఓటిపి మెసేజ్ (సందేశం) వొస్తుందని, వాటిని నిర్ధారణ చేసుకున్న తదుపరి లోడింగ్ పాయింట్ వద్ద కు అనుమతించాలన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు, విధుల్లో భాగంగా ఉండే సిబ్బందికి శిక్షణ కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించారు. ఆఫ్ లైన్, ఆన్లైన్ కోసం ప్రత్యేక సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. మానవ వనరులను సమయోచితంగా నియమించుకుని అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. మస్టర్ రోల్ తప్పనిసరిగా నిర్వహిస్తూ , లేబర్ హాజరు , పనితనం పర్యవేక్షణ కోసం చొరవ తీసుకోవాలన్నారు. ప్రైవేటు సెక్యూరిటీ ఆధ్వర్యంలో ఇసుక రిచ్ ల వద్ద స్లాట్ కేటాయింపు ను అనుసరించి క్రమబద్ధీకరణ చర్యలు తీసుకోవాలని, వాటిపై పోలీసుల పర్యవేక్షణా చెయ్యడం తప్పని సరి అన్నారు. ఈరోజు విద్యుత్ సరఫరా విషయంలో ఎలక్ట్రికల్ పోల్స్ సిద్ధం చేస్తున్నట్లు అర్డివోలు తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటు కు సంబంధించిన వివరాలు పై కలెక్టర్ రీచ్ వారీగా సమీక్ష నిర్వహించారు. పోల్స్ ఏర్పాట్లు చెయ్యడం కోసం అంచనాలకు అనుగుణంగా చెల్లింపులు జరిపిన 24 గంటల్లో పోల్స్ ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఆమేరకు ముందస్తుగా అంచనాలకి అనుగుణంగా మెటీరియల్ డంపింగ్ చెయ్యాల్సి ఉందన్నారు. పోల్స్ ను 24 గంటల్లో ఏర్పాటు చెయ్యాలని కలెక్టర్ ఆదేశించారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ప్యాక్స్ చైర్మెన్ దేవేందర్‌రావు

వాయిస్ టుడే ప్రతినిధి(హుస్నాబాద్ నియోజకవర్గం) అక్టోబర్ 16:సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని కోహెడ ప్రాథమిక సహకార సంఘము ఆధ్వర్యం లో సముద్రాల, వెంకటేశ్వరపల్లి, సీసీపల్లి గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను చైర్మన్ పేర్యాల దేవేందర్ రావు ప్రాంభించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ ముంజ మల్లికార్జున్ ,ప్యాక్స్ డైరెక్టర్స్ జేరిపోతుల మనెమ్మ,గుండ తిరుపతి, ప్రజా ప్రతినిధులు తూటి బాపురెడ్డి, తూటి చంద్రారెడ్డి, భీంరెడ్డి రాజిరెడ్డి, భీంరెడ్డి తిరుపతి రెడ్డి, బొజ్జ రమేష్,కొల్ల రాంరెడ్డి,పూల బాలయ్య, చింతకింది శంకర్, గోపాగొని సుబాష్,రైతు సోదరులు హమాలీలు మరియు ప్యాక్స్ సిబ్బంది పాల్గొన్నారు.





## ఐదు లక్షల రైతు భీమా నగదు అందజేత

**వి.వి కృష్ణాపురంలో మృతి చెందిన రైతు కోయ శ్రీనివాస్ రావు కుటుంబానికి బీమా డబ్బులు జమ చేసిన ప్రజా ప్రభుత్వం...**

**భట్టి విక్రమార్క మల్లుకి కృతజ్ఞతలు తెలియజేసిన లబ్ధిధారుడి కుటుంబం...**

**పదేళ్ల ప్రతిపక్షంలో పార్టీకి అండగా ఉన్నవారికి ఖచ్చితంగా అండగా ఉంటాం అని చెప్పిన కాంగ్రెస్ నాయకులు**

ముదిగొండ మండలం అక్టోబర్ 16 వాయిస్ టుడే : ముదిగొండ మండలం వనం వారి కృష్ణాపురం గ్రామంలో రైతు కోయ శ్రీనివాస్ రావు ఇటీవల మరణించారు.. ఆయన భార్యకు బుధవారం రైతు భీమా పథకం ద్వారా వారి అకౌంట్ కి జమ చేయడం జరిగింది.అట్టి నగదు జమ దృవీకరణ పత్రాన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు మల్లెల అజయ్,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిలి తిరుపయ్య,మాజీ ఎంపీటీసీ ఏటుకూరి వెంకటేశ్వర్లు,పనితి పాపారావు, బత్తిని పుల్లయ్య,కాకి వీరభద్రం,చన్ను అమ్మయ్య,గొట్ట వీరయ్య,ముప్పారపు నాగయ్య,కోయ వెంకటి తదితరులు అందజేశారు, ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మల్లు,కోయ శ్రీనివాస్ రావు, మరణ వార్తవిని కుటుంబ సభ్యులకు నాడు ఫోన్ ద్వారా అండగా ఉంటాం అని మాట ఇచ్చారు.. అని ఆ మాట ప్రకారం తక్కువ రోజుల్లోనే బీమా నగదు అందేలా చూశారు అని అలాగే మరే ఇతర అవసరం ఉన్నా పార్టీ తరపున మేము అందరం శ్రీనివాస్ కుటుంబానికి అండగా ఉంటాం అని శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ కోసం ఎంతో పని చేశారు అని పదేళ్లు ప్రతిపక్షంలో ఉన్నా కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం పని చేశారు అని అలాంటి శ్రీనివాస్ మరణం పార్టీకి తీరని లోటు అని అన్నారు.




## బెల్లంపల్లిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి అక్టోబర్ 16 2024 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి పట్టణంలో బుధవారం లయన్స్ క్లబ్ ఆఫ్ సింగరేణి ఆధ్వర్యంలో శాంభవి ఐ విజన్ సెంటర్ ఆవరణంలో ఉచిత మెగా కంటి పరీక్ష శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో 60 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 10 మంది శుక్లాలను గుర్తించి అందులోంచి 3 మందిని ల్లయన్స్ బెల్లంపల్లి ఐ హాస్పిటల్ లో ఉచిత కంటి ఆపరేషన్ కోసం, 7మందిని ఆపరేషన్ నిమిత్తం ప్రత్యేక వాహనంలో శరత్ మాక్సివిజన్ హనుమకొండ కు వారికి ఎలాంటి రవాణా కర్చులు లేకుండా తరలించామని కంటి పరీక్షా నిపుణులు, క్లబ్ అధ్యక్షులు కొంకటి అంజయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ది రాజేందర్, నల్మా సంతోష్ శరత్ మాక్సిజన్ కంటి పరీక్ష నిపుణులు రఘు వారి సిబ్బంది, శాంభవి ఐ విజన్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలపై కొరడా జులిపించిన ఎసిపి సతీష్ కుమార్

**ప్రజల నుంచి వినతులు రావడంతో చర్యలకు పూనుకున్న పోలీస్ మరియు పురపాలక శాఖ**

వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 17 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణ శివారులోని సబ్ స్టేషన్ ప్రధాన రహదారి సమీపంలో కొంతమంది చిరు వ్యాపార కేంద్రాలను ఏర్పాటు చేసుకొని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ప్రజల నుంచి చాలా వినతులు రావడంతో వెంటనే స్పందించిన ఎసిపి సతీష్ కుమార్ మరియు సిఐ శ్రీనివాస్ ఎస్ఐ మహేష్ పోలీస్ శాఖ తరఫున అక్కడికి చేరుకొని పురపాలక సంఘం సిబ్బందితో కలిసి చిరు వ్యాపార కేంద్రాలను అసాంఘిక కార్యకలాపాల కేంద్రాలను తొలగించి అక్కడి నుంచి వాటిని తీసివేయడం జరిగింది మరియు అక్కడున్న స్థానికులకు కౌన్సిలింగ్ నిర్వహించి మరొకసారి ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ వారు హెచ్చరించారు ఈ సందర్భంగా పురపాలక సంఘం కమిషనర్ మాట్లాడుతూ అనుమతులు లేకుండా పట్టణంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని రోడ్లపై కంటైనర్లు వేసి ప్రజలకు ఇబ్బందులు కలిగించకూడదని అలాంటి వాటికి పర్మిషన్ మేము ఇవ్వమని ఇలాంటివి ఇంకొకసారి షాపులు తయారు చేస్తే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం కమిషనర్ మల్లికార్జున్ మరియు సిబ్బంది మరియు పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసి అసాంఘిక కార్యకలాపాలను నియంత్రించింది పోలీస్ శాఖకు మరియు పురపాలక శాఖకు ధన్యవాదాలు తెలియజేశారు.



# వ్యవసాయం చేసెటోళ్లు తగ్గుతున్నరు..

## నాబార్డు 2021-22 రిపోర్టు

**పల్లెల్లో వ్యవసాయంపై ఆధారపడ్డ కుటుంబాలు 55 శాతమే**

**మిగిలిన 45 శాతం ఫ్యామిలీలు ఇతర పనుల్లో..!**

**పెరిగిన లాగోడి ఖర్చులు.. మిగులుబాటు నామ్కే వాస్తే**

**వ్యవసాయ కుటుంబాల నెలవారీ సగటు**

**ఆదాయం రూ.13,874.. ఖర్చు 13,093**

**ప్రతి నెలా మిగులుతున్నది రూ.781 మాత్రమే**

**గత్యంతరం లేక పొట్టకూటి కోసం ఇతర పనులకు**



ఒకప్పుడు పల్లె అంటే ఎవుసం. గ్రామీణ ప్రాంతాల్లోని జనం మొత్తం వ్యవసాయం, దాని అనుబంధ వృత్తులపై ఆధారపడి జీవించేవాళ్లు. కానీ కాలక్రమేణా పల్లెల్లో వ్యవసాయంపై ఆధారపడేవాళ్ల సంఖ్య తగ్గిపోతున్నది. తాజాగా నాబార్డ్ రిలీజ్ చేసిన 'సెకండ్ ఆలిండియా రూరల్ ఫైనాన్షియల్ ఇంక్లూజన్ సర్వే 2021-%-%22'లో ఇదే తేలింది. తెలంగాణ పల్లెల్లో 55% మంది మాత్రమే వ్యవసాయంపై ఆధారపడి బతుకుతుండగా.. మిగిలిన 45% కుటుంబాలు వ్యవసాయేతర పనులు చేస్తున్నట్లు వెల్లడైంది. రాష్ట్రంలో రైతు కుటుంబాలకు సగటున కేవలం 2 ఎకరాల భూమి ఉందని, ఈ తరహా చిన్నకమతాల వల్ల వ్యవసాయం గిట్టుబాటు కాక చాలా మంది ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు వెతుక్కున్నట్లు సర్వే తేల్చింది.

### భూమి కౌలుకు ఇచ్చి వేరే పనులకు..

రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కలిపి 2,330 కుటుంబాలను నాబార్డ్? సర్వే చేసింది.దీని ప్రకారం.. వ్యవసాయ ఆదాయం తగ్గిపోవడంతో గ్రామీణులు ప్రత్యామ్నాయ ఉపాధి వైపు మళ్లుతున్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న రైతు కుటుంబాలు, అందుబాటులో ఉన్న భూమిని పరిగణనలోకి తీసుకుంటే సగటున ఒక్కో కుటుంబానికి 2 ఎకరాల భూమి మాత్రమే ఉంది. చిన్నకమతాల వల్ల రైతుకుటుంబాలకు వ్యవసాయం గిట్టుబాటు కావడం లేదు. రాష్ట్రంలోని వ్యవసాయ కుటుంబ నెలవారీ సగటు ఆదాయం రూ.13,874 కాగా.. నెలవారీ ఖర్చు 13,093గా ఉంది. అంటే ప్రతి నెలా రూ.781 మాత్రమే మిగులుతున్నది.

గతంలో ఇది రూ.998గా ఉండేది. వ్యవసాయ కుటుంబ ఆదాయం తక్కువ ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణది 8వ స్థానం. అత్యధికంగా పంజాబ్‌లో ఒక్కో రైతు కుటుంబానికి రూ.31,433 ఆదాయం వస్తుండగా.. అక్కడ నెలకు రూ.5,683 మిగులుతున్నట్లు నాబార్డు సర్వేలో వెల్లడైంది. గతంలో రైతుకుటుంబాలు తమకున్న భూమిలో పండే పంటలపై ప్రత్యక్షంగా ఆధారపడి జీవిస్తే.. వడ్రంగి, కమ్మరి, కుమ్మరి లాంటి కులవృత్తులవాళ్లు పరోక్షంగా వ్యవసాయంపై ఆధారపడి జీవించేవాళ్లు. యాంత్రికీకరణ కారణంగా కులవృత్తులు దెబ్బతినడంతో వాళ్లంతా ప్రత్యామ్నాయ ఉపాధి చూసుకుంటున్నారు. వ్యవసాయ కూలీలది కూడా ఇదే పరిస్థితి.

ఈ క్రమంలో కొత్తతరంలో చాలా మంది వ్యవసాయాన్ని వదిలేస్తున్నారు. కొందరు ఆయా గ్రామాల్లో, ఇంకొందరు సమీప పట్టణాల్లో చిన్నచిన్న ఉద్యోగాలు చూసుకుంటున్నారు. స్వయం ఉపాధితో పాటు సర్వీస్?రంగంలోనూ ఎక్కువ మంది కొలువులు వెతుక్కుంటున్నారు. ఇక చిత్రమైన పరిస్థితి ఏమిటంటే వ్యవసాయంలో తగినంత ఆదాయం లేక తమ భూములను ఇతరులకు కౌలుకు ఇచ్చి,కుటుంబపోషణ కోసం రైతు కుటుంబాలు ఉద్యోగాలు చేసుకుంటున్నాయని నాబార్డు రిపోర్ట్? స్పష్టం చేసింది.

### సగటు అప్పుల్లోనూ మనమే టాప్

దేశంలో ఒక్కో కుటుంబంపై సగటున రూ.90,372 అప్పు ఉంటే.. రాష్ట్రంలో మాత్రం రూ.1,29,599 అప్పు ఉంది. ఇందులో వ్యవసాయ కుటుంబాలే అధికంగా ఉన్నాయని నాబార్డ్? తన రిపోర్ట్?లో పేర్కొంది. 2016లో రాష్ట్రంలో అప్పుల్లో ఉన్న కుటుంబాల సంఖ్య 79% ఉంటే.. 202122 నాటికి అది 92%కి పెరిగింది. ఇది రాష్ట్రంలోని భూముల హోల్డింగ్‌పై ప్రభావం చూపుతున్నది. ఈ సర్వే ప్రకారం రాష్ట్రంలో భూముల హోల్డింగ్ ?క్రమంగా తగ్గుతున్నది. గతంలో వ్యవసాయ కుటుంబాలకు ఇంటి జాగాతో పాటు సగటున రెండున్నర ఎకరాల భూమి ఉంటే అది రెండు ఎకరాలకు తగ్గింది. అదే దేశవ్యాప్తంగా సగటు భూమి హోల్డింగ్ 2016-17లో 1.08 హెక్టార్ల నుంచి 2021-22లో 0.74 హెక్టార్లకు తగ్గింది.

### ఆదాయంతో పాటే పెరిగిన ఖర్చులు

కొన్నేండ్లుగా పంటల మద్దతు ధరలు పెరుగుతు న్నందున రైతుల ఆదాయం పెరుగుతున్నదని, కానీ, ఖర్చులు కూడా అదే స్థాయిలో పెరుగుతు న్నాయని నాబార్డు తన రిపోర్ట్‌లో విశ్లేషించింది. వ్యవసాయంలో పెరిగిన పెట్టుబడులు, పెట్టుబడు ల కోసం చేస్తున్న అప్పులు, వాటి వడ్డీలతో రైతుల పై భారం పడుతున్నది. అదీగాక ఒకప్పుడు రైతు లు తమకు కావాల్సిన అన్నిరకాల కూరగాయలు, పండ్లు, పప్పులు, నూనెగింజలు తమ పొలంలో పండించుకునేవాళ్లు. అయితే.. ప్రస్తుతం అవన్నీ బయట నుంచి ఎక్కువ రేట్లకు కొనుగోలు చేయా ల్సిన పరిస్థితి ఏర్పడింది.

దీనికితోడు పెరిగిన విని యోగ సంస్కృతి పల్లెను తాకింది. ఖర్చులు విపరీ తంగా పెరిగిపోయాయి. మారిన వాతావరణ పరిస్థి తులు, పెరిగిన గాలి కాలుష్యం, నీటి కాలుష్యం, ఆహారపు అలవాట్లలో మార్పు వెరసి రోగాలు, వైద్య ఖర్చులు రెట్టింపయ్యాయి. ఫలితంగా ఆదాయం పెరిగినా ఖర్చులు తీసేస్తే మిగులు అంతంత మాత్రమేనని నాబార్డు తేల్చింది. రాష్ట్రంలో ఒక రైతు కుటుంబానికి సగటున రూ.781 మాత్రమే మిగు లుతున్నాయంటే పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

**(సేకరణ: ఏనుగుల వీరాంజనేయులు సీనియర్ జర్నలిస్ట్. 9951969008)**

## ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్‌కు జాయింట్ డైరెక్టర్ సత్కారం



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి అక్టోబర్ 16 2024 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ ను కమిషనరేట్ ఆఫ్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్ రాజేందర్ సింగ్ సత్కరించారు. బెల్లంపల్లి కళాశాలకు చెందిన పలు అధికారిక పనుల నిమిత్తం బుధవారం ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్, సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు సిసిఈకి వెళ్లారు. ఈ సందర్భంగా జాయింట్ డైరెక్టర్ రాజేందర్ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ నేపథ్యాన్ని పురస్కరించుకొని ఇటీవలే బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ కాంపల్లి శంకర్ ను జెడి రాజేందర్ సింగ్ అభినందించి శాలువా కప్పి సన్మానించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అంచలంచలుగా ఎదగాలని ఆకాంక్షించారు. అందుకు సీసీఈ తరఫున కావలసిన అన్ని సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిసిఈ జాయింట్ డైరెక్టర్ రాజేందర్ సింగ్, ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్, సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, ఇతర సీసీఈ అధికారులు ఉన్నారు.




## ఎమ్ బుక్ నిర్వహణా తీరుపై కలెక్టర్ ఆగ్రహం

**వారం రోజుల్లో నివేదిక అందచేయాలని కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశం**

రాజమండ్రి, అక్టోబర్ 16 (వాయిస్ టుడే ప్రతినిధి) మన బడి మన భవిష్యత్తు కింద జిల్లాలో 655 పనులకి చెంది పాఠశాలలు, కళాశాలల్లో రెండో దశలో చేపట్టిన పనుల రికార్డులు నిర్వహణ విషయంలో ఇంజనీరింగ్ సహాయకుల నిర్లక్ష్య వైఖరి ని ఉపేక్షించేది లేదని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు.స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం సాయం త్రం నాలుగు ఇంజనీరింగ్ ఏజెన్సీస్ ల ఆధ్వర్యంలో చేపట్టిన " మన బడి మన భవిష్యత్తు "స్కూల్స్ తరగతి గదుల నిర్మాణం, అభివృద్ధి, మౌలిక వసతులు కల్పించడం కోసం ఖర్చుల రికార్డుల ఆడిటింగ్ పై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, జిల్లాలో మన బడి మన భవిష్యత్తు కింద పాఠశాలల్లో పలు అభివృద్ధి పనులు, మౌలిక వసతులు, అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. ఆయా పనులకి సంబంధించి సుమారు 200 కోట్ల పనులను నాలుగు ఇంజనీరింగ్ విభాగాలు పంచాయతీ రాజ్, ఆర్ డబ్ల్యూ ఎస్, సర్వ శిక్షా అభియాన్, మునిసిపల్ శాఖల ఆధ్వర్యంలో చేపట్టినట్లు పేర్కొన్నారు. జిల్లా సర్వ శిక్షా అభియాన్ అధికారి ఎస్ సుభాషిణి, సహాయ ఇంజనీర్లు, ఇంజనీరింగ్ సహాయకులు పాల్గొన్నారు.

# నలుగురు నిందితులు అరెస్ట్..

**కోటి రూపాయలు విలువైన పల్లాడియం లోహం స్వాధీనం..**

**పరవాడ పోలీసులను అభినందించిన ఎస్పీ**



అనకాపల్లి, అక్టోబర్ 16 (వాయిస్ టుడే ప్రతినిధి) పరవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో కోటి రూపాయలు విలువైన పల్లాడియం చోరీ చేసిన నలుగురు వ్యక్తులను ఆగస్టు చేసి వారి వద్ద నుంచి కోటి రూపాయలు విలువైన పల్లాడియం ను స్వాధీనం చేసుకున్నారు.దొంగతనం జరిగిన నాలుగు రోజుల్లో నిందితుల్ని అరెస్ట్ చేసిన పరవాడ పోలీసులను జిల్లా ఎస్పీ శ్రీమతి ఎం.దీపిక అభినందించారు. ఈ కేసుకు సంబంధం ఉన్న రాజు,వినీత్ వర్మ, మురళి, రామచంద్ర రాజు లను పరవాడ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారి వద్ద నుంచి 4.110 కేజీల పల్లాడియం లోహం, సుమారు దీని విలువ 1,15,00,000 రూపాయలు ఉంటుందని అలాగే పల్సర్ మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ ఎం దీపిక వెల్లడించారు. వివరాల్లో వెళితే ఫిర్యాదుదారుడు ఎస్.వరదరాజన్ తన ఫిర్యాదులో డైరెక్టర్ టెక్నికల్ సపోర్ట్ మరియు యూనిట్ హెడ్ ఫార్మాసిటీ లో తాను పనిచేస్తున్న రవీంద్ర హీరేయస్ కంపెనీ, కార్బన్ ఉత్ప్రేరకాలపై సపోర్టు చేసే మెటల్ తయారీలో ఉందని, ఈ ఉత్ప్రేరకాలు అనేక ఫార్మా కంపెనీలు ఉపయోగించే పల్లాడియం అనే ఖరీదైన లోహంతో తయారు అవుతాయని, యూనిట్ ప్రధాన వ్యాపారం తాజా ఉత్ప్రేరకాన్ని తయారు చేయడం అని వివరించారు. వాడిన ఉత్ప్రేరకం (క్యాటలిస్ట్ ) రీ-సైక్లింగ్. ఆ ప్రక్రియలో పల్లాడియం మెటల్‌ను డ్రైయర్‌లలో ఉంచి ఆరబెడతారు అని, ఆ విధంగా ఈనెల తొమ్మిదో తేదీన ప్రొడక్షన్ బ్లాక్‌లో ఉన్న డ్రైయర్‌లో రాత్రిపూట ఆరబెట్టడం కోసం 4.2 కిలోల పల్లాడియం ను సాయంత్రం 4 గంటల సమయంలో ఉంచారు. దానికి తాళం కూడా వేశారు. ఆ రోజు కూడా ఎప్పటిలాగే ఉదయం 8 గంటలకు ప్లాంట్ పనిచేస్తూ సాయంత్రం 4 గంటల కు మూసివేశారు. అయితే ఆమరుసటి రోజు ఉదయం 08:20 గంటల సమయంలో తాళం కప్ప లేకపోవడం, డ్రైయర్ తెరవబడి అందులో నుంచి పల్లాడియం మెటల్ ను దొంగతనం చేసినట్లుగా గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై జిల్లా ఎస్పీ శ్రీమతి ఎం.దీపిక ఆదేశాలతో అదనపు ఎస్పీ క్రైమ్స్ ఎల్.మోహన్ రావు, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ కె.వి.సత్యనారాయణ పర్యవేక్షణలో కేసు దర్యాప్తు చేసి నలుగురు నిందితులను అరెస్టు చేసి చోరీ అయిన పల్లాడియం మెటల్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మీడియా తో మాట్లాడుతూ ఇలాంటి దొంగతనాలు నివారించేందుకు అన్ని కంపెనీలలో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని మరియు ఎప్పటికప్పుడు మెయింటినెన్స్ చేయాలన్నారు. ప్రైవేట్ కంపెనీలు యాజమాన్యం కోరితే ఉద్యోగుల నడవడిక వారిపై ఎటువంటి క్రిమినల్ కేసులు ఉన్నాయో లేదో అని విషయాన్ని వెరిఫికేషన్ చేయిస్తామన్నారు కేసుని నాలుగు రోజులలో ఛేదించి మొత్తం చోరీ అయిన కోటి రూపాయిల కు పైగా విలువ కలిగిన పల్లాడియం మెటల్ ను స్వాధీనం చేసుకున్నందుకు పరవాడ ఇన్‌స్పెక్టర్ ఆర్.మల్లికార్జునరావు, సిసిఎస్ ఎస్ఐ పి.రమేష్, పరవాడ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఎఎస్ఐ బి.వై.నాయుడు, కానిస్టేబుల్ జివివిఎస్.నాయుడు, కె.హేమంత్ లను ఎస్పీ శ్రీమతి ఎమ్ దీపిక అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రులు



నల్గొండ /సూర్యాపేట: అక్టోబర్ 16(వాయిస్ టుడే ప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం మొదటి పంట కాలంలోనే 31 వేల కోట్ల రూపాయల రైతుల రుణమాఫీని చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని ఎస్ఎల్ బి సీ బత్తాయి మార్కెట్ యార్డ్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, అలాగే పత్తి కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గడచిన 5 సంవత్సరాలలో రైతుకు ఏ బ్యాంకులో ఎంత బాకీ ఉన్నా రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్లో నిర్ణయం తీసుకున్నదని, క్యాబినెట్ నిర్ణయం ప్రకారం 22 లక్షల తెల్ల కార్డులు కలిగిన రైతులకు ఇది వరకే 18 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేస్తూ వారి ఖాతాలలో జమ చేయడం జరిగిందని, ఈ నెలాఖరు నాటికి తెల్ల కార్డులు లేని 4 లక్షల మంది రైతులకు వారి ఖాతాలలో రుణమాఫీ డబ్బులు ఘమచేస్తామని తెలిపారు. 2 లక్షల రూపాయల పైన రుణాలు ఉన్న రైతులకు కూడా రుణాలు మాఫీ చేసేందుకు షెడ్యూల్ ప్రకటిస్తామని, ఎట్టి పరిస్థితులలో ఈ పంట కాలంలోనే 31 వేల కోట్ల రూపాయల రుణమాఫీని చేసి తీరుతామని మంత్రి స్పష్టం చేశారు. దీంతోపాటు ,పంట కాలానికి 7500 రూపాయల రైతు బంధు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని, ఎన్ని ఇబ్బందులు వచ్చినా రైతు బంధు ఇస్తామని వెల్లడించారు. అలాగే ఈ సంవత్సరం నుండే రైతు పంటల బీమా ను సైతం అమలు చేస్తామని, రైతులు ఏ పంట వేసిన ప్రభుత్వమే ప్రీమియం చెల్లించి రైతు పంట బీమా ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

ధాన్యం కొనుగోలులో భాగంగా రైతులు ధాన్యాన్ని సక్రమంగా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, పత్తి ని సైతం అలాగే తేవాలని, ఈ సంవత్సరం తెలంగాణలో కోటి 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండి దేశానికి అన్నం పెట్టే విధంగా తెలంగాణ తయారుకానుందని తెలిపారు. జనవరి నుండి రేషన్ కార్డుల ద్వారా అందరికీ సన్న బియ్యం ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందని, అందుకే సన్న రకాలకు మద్దతు ధర తో పాటు, 500 రూపాయల బోనస్ వస్తుంది అని అన్నారు .



ఆయిల్ ఫామ్ వల్ల మంచి లాభాలు, దిగుబడి ఉన్నందున రైతులు ఆయిల్ ఫామ్ పంటల సాగుపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, నల్గొండ జిల్లాలో ఈ సంవత్సరం 10 వేల ఎకరాలలో ఆయిల్ ఫామ్ వేసారని ,ప్రతి ఎకరాకు లక్షన్నర నుండి రెండు లక్షల రూపాయల వరకు ఆయిల్ ఫామ్ ద్వారా ఆదాయం వచ్చే అవకాశం ఉందని, అందువల్ల రైతులు ఆయిల్ పామ్ తోటలు వేయాలని ఆయన కోరారు. ఇంకా 70 లక్షల ఎకరాలలో పామాయిల్ తోటలు వేసే అవకాశం ఉందని, 5 సంవత్సరాలలో తెలంగాణలో 10 లక్షల ఎకరాల ఆయిల్ ఫామ్ సాగు చేయాలని ఆయన రైతులకు పిలుపునిచ్చారు. కరీంనగర్, మెదక్, మహబూబ్నగర్లలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీలను ఏర్పాటు చేస్తున్నామని, తర్వాత నల్గొండలో ఫాక్టరీ కట్టిస్తామని వెల్లడించారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రైతులకు న్యాయం చేసేందుకు, రైతు సంక్షేమ కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు. రైతు రుణ మాఫీ లో భాగంగా ఇప్పటి వరకే 18 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేయడం జరిగిందని, నల్గొండ జిల్లాలో రాష్ట్రంలోనే అత్యధికంగా ధాన్యం పండుతుందని,రైతులు ధాన్యాన్ని ఎండబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే 24 గంటల్లో ధాన్యాన్ని కొనుగోలు చేసి డబ్బులు చెల్లించే ఏర్పాటు చేస్తామన్నారు. ఎస్ ఎల్ బి సి వద్ద గతంలో బత్తాయి కోసం నిర్మించిన షెడ్డులో కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రితో విజ్ఞప్తి చేశారు. అనంతపూర్ తర్వాత నల్గొండ జిల్లాలోనే అత్యధికంగా బత్తాయి సాగు జరుగుతుందని ,సుమారు 50000 ఎకరాలలో బత్తాయి సాగు చేస్తారని తెలిపారు.

జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో భాగంగా నల్గొండ జిల్లాలో 375 కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని, ఇందులో భాగంగా ఇప్పటి వరకే 152 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగిందని, ఈ వారం చివరి వరకు అన్ని కేంద్రాలు ప్రారంభిస్తామని, కొనుగోలు కేంద్రాలలో తేమ కొలిచే యంత్రాలు,తూకం యంత్రాలు, లారీలు,హమాలీల వంటి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఎంపీడీవో, ఏపిఎం, అసిస్టెంట్ రిజిస్ట్రార్ ల ద్వారా ప్రతి కేంద్రానికి ఒక ఇన్చార్జి ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తున్నామని పేర్కొన్నారు.

పత్తి కొనుగోలు లో భాగంగా జిల్లాలో 24 జిన్నింగ్ మిల్లులు ఉండగా, రెండు కేంద్రాలు పెండింగ్లో ఉన్నాయని, ఈ సంవత్సరం 3,52,000 మెట్రిక్ టన్నుల పత్తి మార్కెట్ కి వస్తుందని అంచనా వేయడం జరిగిందని ,బుధవారం నుండి జిల్లాలో పత్తి కొనుగోలును ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ నాగేశ్వరరావు, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్,అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోనిరమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్, స్థానిక కౌన్సిలర్ అలివేలు, డిసిసిబి డైరెక్టర్ సైదులు, పిఎసిఎస్ డైరెక్టర్లు, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్,మార్కెటింగ్ జిల్లా అధికారి ఛాయా దేవి, ఆర్డీవో శ్రీదేవి, డిఎస్పీ శివరాం రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు కార్యక్రమానికి హాజరయ్యారు.

# పంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు విడుదల చేయాలి



మక్తల్ అక్టోబర్ 16 వైస్ టుడే ప్రతినిధి: మక్తల్ మండల పరిధిలోని 36 గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ముందు బుధవారం ధర్నా నిర్వహించి, ఎంపీడీవో రమేశ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి నరేష్ అధ్యక్షత వహించగా ముఖ్య వక్తగా ఐ ఎఫ్ టి ఏ జిల్లా అధ్యక్షులు ఎస్ కిరణ్ పాల్గొని ప్రసంగిస్తూ మండల పరిధిలో 130కి పైగా గ్రామపంచాయతీ కార్మికులు పనిచేస్తున్నారని, కార్మికులకు సేఫ్టీకిట్స్ ఇవ్వడం లేదన్నారు. రెండు నెలలు వేతనాలు పెండింగ్లో పెట్టుకుని కార్మికులతో పని చేయించడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంవత్సరానికి రెండు జతల బట్టలు, ప్రతినెల సబ్బులు, నూనెలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని , మురికి పనులు చేసే కార్మికులకు క్రిమి కీటకాలు సోకి రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్పెషల్ అధికారుల పరిపాలన సందర్భాలలో గ్రామపంచాయతీ కార్మికులు గ్రామాన్ని ముందుకు నడపడంలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించలేకపోతే జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెం కటేష్, మల్లేష్, రాము, నరసింహులు, వెంకటయ్య, చంద్రప్ప, నబి, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావియ్యకూడదు**

**అపరిచిత వ్యక్తుల వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి**

**గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దు**

**హుస్నాబాద్ ఎస్సై తోట మహేష్**




వాయిస్ టుడే ప్రతిని ధి అక్టోబర్ 17 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఉన్న సిద్ధార్థ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి హుస్నాబాద్ ఎస్ఐ మహేష్, హుస్నాబాద్ షీటీమ్ బృందం తో కలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ ఎస్ మహేష్ మాట్లాడుతూ%ా%. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా బుధవారం ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, సైబర్ నేరాల గురించి, ఫోక్సో చట్టాలు మరియు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి, గతంలో జరిగిన నేరాల గురించి నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, భరోసా సెంటర్లో ఫోక్సో కేసులలో 18 సంవత్సరాలు లోపు ఉన్న బాలికలకు అందిస్తున్న సేవల గురించి, మహిళలు గృహ హింసకు వరకట్నం గురించి శారీరకంగా మానసికంగా హింసించే తదితర అంశాల గురించి స్నేహిత మహిళా సెంటర్లో నిర్వహించే కౌన్సిలింగ్ గురించి వివరించారు. విద్యార్థుల యొక్క గోల్ గురించి, అపరిచిత వ్యక్తులతో ఎలా ప్రవర్తించాలని అంశాల గురించి, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, మరియు తదితర అంశాల గురించి మరియు చట్టాల గురించి విద్యార్థినిలకు వివరించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థి దశ చాలా కీలకమని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించి క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలని సూచించారు. మరియు ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ నరసింహారెడ్డి, అధ్యాపకులు హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య , హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుళ్లు స్వప్న, ప్రశాంతి, కానిస్టేబుళ్లు కృష్ణ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## కోటనందూరు పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఎస్పీ

కాకినాడ, అక్టోబర్ 16 (వాయిస్ టుడే ప్రతినిధి) కాకినాడ జిల్లాకోటనందూరు పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ బుధవారం తనిఖీ నిర్వహించారు. ఎస్పీ పోలీస్ స్టేషన్ పరిసరాలను, భవనాన్ని పరిశీలించారు.పోలీస్ స్టేషన్ కు సంబందించిన వివిధ రికార్డులను పరిశీలించి వివరాలను ఎస్సై టి రామకృష్ణ ను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ ను పరిశుభ్రంగా ఉంచాలని, ప్రతి విషయాన్ని రికార్డుల లోనమోదు చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని అన్నారు. తుని రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చెన్నకేశవరావు , ఎస్ ఐ రామకృష్ణ ఉన్నారు.




## "భద్రాద్రి దివ్యక్షేత్రం' పేరిట దేవస్థానం ఆద్వర్యంలో యూట్యూబ్ ఛానల్ !

### దేవస్థానం ఈవో రమాదేవి వెల్లడి

భద్రాచలం, అక్టోబర్ 16 (వాయిస్ టు డే ) 'భద్రాద్రి దివ్యక్షేత్రం'పేరిట యూట్యూబ్ ఛానల్ ను ఏర్పాటు చేసినట్లు ఆలయ ఈఓ రమాదేవి మంగళవారం వెల్లడించారు. ఇందులో భద్రాచలం ఆలయం ఉత్సవాల విశేషాలను, పూజలు సహా పూర్తి సమాచారాన్ని అప్‌లోడ్ చేయనున్నట్టు ఆమె పేర్కొన్నారు. దీంతో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న రామ భక్తులకు ఇక్కడి రోజువారీ క్రతువుల గురించి వివరించే వెసులుబాటు లభించింది. ఇప్పటికే ఈ ఛానెల్ ట్రయల్ రన్ పూర్తయినట్టు అధికారులు తెలిపారు. భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయానికి రెండు తెలుగు రాష్ట్రాలలో దాదాపు 1300 ఎకరాల భూమి ఉంది. దీంతో పాటు దాదాపు 68 కిలోల బంగారం, 980 కిలోల వెండి ఆభరణాలు ఉన్నాయి. వీటికి సంబంధించిన పూర్తి వివరాలతో 20 నిమిషాల నిడివి ఉన్న వీడియోను రూపొందించారు. దీన్ని త్వరలో భద్రాద్రి దివ్యక్షేత్రం యూట్యూబ్ ఛానల్‌లో అప్‌లోడ్ చేయనున్నారు. వీటితో పాటు ఆలయంలో నిర్వహించిన పలు ఉత్సవాల వీడియోలను సైతం ఇందులో పొందుపర్చనున్నారు. టీటీడీకి కూడా తిరుమల శ్రీవారి పేరుతో టీవీ ఛానెల్, యూట్యూబ్ ఛానెల్‌ను నిర్వహిస్తోంది. ఇప్పుడు భద్రచలం ఆలయం కూడా యూట్యూబ్ ఛానెల్ ప్రారంభిస్తోంది. కాగా, గతేడాదే భద్రచలం ఆలయంలో తిరుమల తరహాలోనే ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి వచ్చిన విషయం తెలిసిందే. అధికారిక వెబ్‌సైట్‌లో నిత్య కళ్యాణం, అభిషేకం, అర్చన, దర్శనం, సుప్రభాతం, పవళింపు, తులాభారం, వేదాశీర్వచనం, పట్టాభిషేకం, రథసేవలు వంటి టికెట్లను బుక్ చేసుకునే అవకాశం కలిగింది. నిత్యం వీఐపి, వీవీఐపిల రాకతో కలకలాడే భద్రగిరి అభివృద్ధిని ప్రభుత్వాలు అంతగా పట్టించుకోలేదు. గోదావరి తీరంలోని ఈ పుణ్యక్షేత్రాన్ని టూరిజం హబ్‌గా కూడా అభివృద్ధి చేయాలని, ప్రత్యేక దృష్టి సారించాలని భద్రాచలం వాసులు, భక్తులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూనే ఉన్నారు.

## మానస వికాస్ స్కూల్లో దారుణం

## విద్యార్థిని చితకబాదిన లెక్కల మాస్టర్ సతీష్



(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 16) హోంవర్క్ చేయలేదని విద్యార్థిని చితక బాదిన నటువంటి లెక్కల మాస్టర్ సతీష్ చర్య తీసుకోవాలని బాధిత విద్యార్థి కుటుంబ సభ్యులు డిమాండ్ చేసిన ఘటన కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 17 వ వార్డు ప్రగతి నగర్ మానస వికాస్ స్కూల్లో చోటు చేసుకుంది దసరా సెలవులు ముగించుకున్న మొదటి రోజే ఆరో తరగతి చదువుతున్న చైతన్య అనే విద్యార్థిని హోం వర్క్ చేయలేదని లెక్కల మాస్టర్ సతీష్ పైసాచికత్వాన్ని చూపిస్తూ విచక్షణ రహితంగా విద్యార్థుని గాయాలు పడే విధంగా గాయపరిచాడు ఈ విషయం విద్యార్థి తల్లిదండ్రులు అడగగా వారిపై అసభ్యకరంగా దురుసుగా మాట్లాడుతూ ఉన్నాడని విద్యార్థి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు టీచరు ఇంట్లో ఫ్యామిలీ గొడవలు పెట్టుకుని ఆ విషయాలు విద్యార్థులపై చూపిస్తున్నారని ఈ ఘటన పై యజమాన్యం పై చర్య తీసుకొవాలి అని అదేవిధంగా లెక్కలు మాస్టర్ సతీష్ పై కేసు పెట్టి చట్టరీత్య చర్య తీసుకోవాలని విద్యార్థి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు ఇటువంటి ఘటనలు మరల ఏ విద్యార్థులపై జరగకుండా చూడాలని విద్యార్థి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

## హామీల అమలుకు ప్రాధాన్యం: మంత్రి పొంగులేటి

కూసుమంచి, నేలకొండపల్లి: శాసనసభ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులు, గౌడలకు కాటమయ్య కిట్లను నేలకొండపల్లిలో బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో సరిగ్గా పది నెలల క్రితం ఏర్పడిన ప్రజా ప్రభుత్వం.. రాష్ట్ర ప్రగతికి, ప్రజా సంక్షేమానికి పాటుపడుతోందని చెప్పారు. గీత కార్మికులు, మత్స్యకారుల అభ్యున్నతికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. పీఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ చేశారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలో 100 మంది గీత కార్మికులకు కాటమయ్య కిట్లు అందజేస్తున్నామన్నారు. ఖమ్మం ఆర్డీఓ గణేష్, అబ్కారీశాఖ సూపరింటెండెంట్ నాగేందర్‌రెడ్డి, సహాయ సూపరింటెండెంట్ వేణుగోపాల్‌రెడ్డి,డీఈఓ సోమశేఖరశర్మ, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు వెన్నపూసల సీతారాములు, మాజీ ఎంపీపీ వజ్జ రమ్య తదితరులు పాల్గొన్నారు.

